TGTEL/25/A4111

# మంచితనం

దినపత్రిక

జర్నలిస్ట్

MANCHITANAM JOURNALIST DAILY

manchithanamjournalist.online


గురువారం, జూలై 23 2026, సంపుటి : 03 సంచిక : 09 - పేజీలు - 8 వెల : 5 రూ/..




### ఓటరు జాబితాలో పేరు లేకపోతే

# ప్రభుత్వ పథకాలు రావు

## కొడంగల్‌లో 78 శాతం మాత్రమే ఎస్ఐఆర్‌లో నమోదు



**హైదరాబాద్ :** బీజేపీ, బీఆర్ఎస్‌లు చేసిన తప్పులను ప్రశ్నిస్తున్నందుకే తనపై కుట్ర చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ రెండు పార్టీలు వేరు కావొచ్చు కానీ, వాళ్ల లక్ష్యం మాత్రం ఒక్కటేనని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఓటరు జాబితా సమగ్ర సవరణపై బీఎల్‌ఏలతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఓట్లు తొలగిద్దామని చూస్తున్నారు : ప్రతి పేదవాడికి మంచి చేసేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఈక్రమంలో రోజుకు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవట్లేదన్నారు. కొడంగల్‌లో నేరుగా ఎదుర్కోలేక తనను దెబ్బతీసేందుకు కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన వాళ్ల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొడంగల్‌లో దెబ్బతీస్తే రాష్ట్ర స్థాయికి రాలేడు అని ఆలోచిస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 90 శాతం కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తారని, వారి ఓట్లు తొలగిద్దామని చూస్తున్నారని ఆరోపించారు. కొడంగల్‌లో 78 శాతం మంది సర్ ప్రక్రియలో పాల్గొన్నారని తెలిపారు. మిగిలిన 22 శాతం ఓట్లు నమోదు చేయించాలని అధికారులకు సూచించారు.'సర్‌లో కేవలం మైనార్టీల ఓట్లే తొలగిస్తున్నారనే ఒక అపోహ ఉంది. బీజేపీ, బీఆర్?ఎస్? వాళ్లు కలిసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లు తొలగిస్తున్నారు. ఎందుకంటే ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు 90 శాతం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తరు, లెక్క గట్టి గంప గుత్తగా తీసి ఈ ఓట్లను బయట పడేసి రేవంత్ రెడ్డి సంగతి చెప్పొచ్చని అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒక్కటై పేదల ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నాయి. ఎందుకంటే ఇక్కడ బీజేపీ ఉన్నది లేదు, ఊడేది లేదు. బీజేపీ, బీఆర్?ఎస్? ఒక్కటై మనతో కొట్లాడలని వాళ్ల కుట్ర. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వాళ్లే బీజేపీకి ఓట్లు వేయించారు. వీటిన్నింటిని తిప్పి కొట్టాలంటే గ్రామంలో ఉన్న వారి వల్లనే అవుతుంది" –రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఆధారాలు చూపి నమోదు చేసుకోండి : ఓటర్లతో బీఎల్‌ఏలు ఎస్ఐఆర్ తప్పకుండా నమోదు చేయించాలన్న సీఎం, ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని చెప్పారు. గతంతో పోలిస్తే సరైన వివరాలు లేకపోతే పక్కన పెడతారన్న ఆయన అనుమానాస్పదంగా ఉంటే సరైన ఆధారాలు చూపి ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ఓటు వేసే వారి జాబితా ఇప్పుడే నిర్ణయం అవుతోందని, కొడంగల్ నియోజకవర్గంలో అర్హులైన వారి ఓట్లు తొలగించేందుకు వీల్లేదని తేల్చి చెప్పారు.

### రాహుల్‌గాంధీ, విపక్షనేతల అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్

# చలో లోక్‌భవన్



**హైదరాబాద్ :** ఢిల్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "చలో లోక్‌భవన్" ర్యాలీ స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు చేపట్టిన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో పోలీసులు మధ్యలోనే అడ్డుకుని కాంగ్రెస్ ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి లోక్‌భవన్ పరిసరాలను పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతల అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం కాంగ్రెస్ ర్యాలీని దృష్టిలో ఉంచుకుని నెక్లెస్ రోడ్డు నుంచి లోక్‌భవన్ వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మొదలైన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో ప్రధాన కూడలి వద్దే పోలీసులు అడ్డుకున్నారు. ముందే మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు ర్యాలీని నిలిపివేశారు. పోలీసుల అడ్డుకట్టను దాటేందుకు కొందరు కార్యకర్తలు ప్రయత్నించడంతో స్వల్పంగా ఉద్రిక్తత నెలకొంది. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అప్పటికే మోహరించిన పోలీసు బలగాలకు అదనంగా పంజాగుట్ట పోలీసు స్టేషన్ నుంచి సిబ్బందిని, మహిళా కానిస్టేబుళ్లను రప్పించి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

### అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి

# తొలగిపోకూడదు




**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఐఆర్ ) కార్యక్రమాల పర్యవేక్షణ కమిటీతో బుధవారం నందినగర్‌లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ ఆధ్వర్యంలోని కమిటీ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను కేటీఆర్‌కు వివరించింది. అనంతరం కమిటీకి ఆయన పలు కీలక సూచనలు చేశారు.

రాష్ట్రంలో లక్షల మంది ఓటర్ల పూర్తి వివరాలు అందుబాటులో లేకపోవడంతో వారిలో చాలామందిని నోటీసులు జారీ చేసే విభాగంలో చేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు. అలాంటి ఓటర్లకు నోటీసులు అందిన వెంటనే పార్టీ శ్రేణులు వారికి అవసరమైన మార్గనిర్దేశం చేసి, అర్హులైన వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకూడదని, అదే సమయంలో డూప్లికేట్ లేదా అనర్హ ఓటర్లు జాబితాలో ఉండకుండా చూడాలని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆగస్టు 3వ తేదీ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమంలో నిమగ్నం కావాలని సూచించారు. ఆగస్టు 10న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత అసలు పని ప్రారంభమవుతుందని పేర్కొన్న కేటీఆర్, జాబితాలో పేర్లు ఉన్నవారు, లేనివారిని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, అర్హులైన వారి పేర్ల నమోదు కోసం క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టినియోజకవర్గ ఇంచార్జీలు, సభ్యత్వ ఇంచార్జీలు, జనరల్ సెక్రటరీలు, కోఆర్డినేటర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉండేలా, అనర్హులు లేదా డూప్లికేట్ ఓటర్లు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కేటీఆర్ ఆదేశించారు.

### విద్యార్థులు, రాహుల్‌కు మద్దతుగా ప్రతి రోజు నిరసనలు



**సంగారెడ్డి, జులై 22:** మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి విమర్శించారు. బుధవారం సంగారెడ్డిలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా ఢిల్లీలో నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ వేలాది మంది యువత ఆందోళన బాట పట్టారని చెప్పారు. ఆందోళనకు దిగిన వారిని దారుణంగా రక్తం వచ్చేలా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. ప్రధాని మోదీ నివాసాన్ని ముట్టడిస్తే.. ఆయన్ని కూడా అరెస్ట్ చేశారని అన్నారు.

### దేశ వ్యవస్థ అక్రమాలకు అడ్డాగా మారింది- ఈ దశాబ్దంలో

# 152 పరీక్షల పత్రాలు లీక్

**◆నీట్ అంశం, ప్రతిపక్షాల ఆందోళనలపై కాంగ్రెస్ ఎంపీ సమావేశం**



**ఢిల్లీ :** ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా పేరుగాంచిన మన దేశ విద్యా వ్యవస్థ, నేడు అక్రమాలకు నిలయంగా మారిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ ధ్వజమెత్తారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై లాఠీఛార్జి చేయడం దారుణమన్నారు. అలాగే దశాబ్ద కాలంలో 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయని, 7.50 కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎంత నష్టపోయినా, ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదని మండిపడ్డారు. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని, డిమాండ్లు పరిష్కరించాలని మాత్రమే యువత కోరుతోందని తెలిపారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. లాఠీఛార్జ్‌లో విద్యార్థులు గాయపడడం సహా వారి ఆక్రందనకు సంబంధించిన దృశ్యాలను మీడియాకు ప్రదర్శించారు."గత పదేళ్లలో 152 సార్లు ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు జరిగాయి, కానీ ఒక్కరికి కూడా శిక్ష పడలేదు. అంటే ఎవరో ఒకరు లేదా ఒక బృందం మన విద్యా వ్యవస్థను, అంటే దేశపు అత్యంత విలువైన ఆస్తిని నాశనం చేసి, మన విద్యార్థుల జీవితాలను దెబ్బతీశారు. మరి ప్రభుత్వం ఏం చేస్తోంది? శిక్షలు మాత్రం పడడంలేదు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే. అలాగే, ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ మొత్తం వ్యవహారంపై ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలి. పరీక్షల విధానంలో మార్పులు తీసుకురావాలి. నిరసనలో జరిగిన గాయాల గురించి బాధపడటం లేదు, ఇంకా ఎన్ని దెబ్బలకైనా సిద్ధం. కానీ, విద్యార్థులకు జరుగుతున్న నష్టం విషయంలోనే బాధ కలుగుతోంది. అందుకే విద్యార్థుల డిమాండ్లకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నాం. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేస్తున్నారు, జలఫిరంగులు వాడుతున్నారు. ఆందోళన చేసేవాళ్లు, ఉగ్రవాదులు, సంఘవిద్రోహ శక్తులు కాదు. విద్యార్థులంటే మన దేశ భవిష్యత్, మన ఆశలు."

### భోగాపురం ఎయిర్‌పోర్ట్

# ప్రారంభోత్సవానికి రండి



**న్యూఢిల్లీ, జులై 22:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని ఆహ్వానించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చేందుకు ప్రధాని మోదీ అంగీకరించినట్లు తెలుస్తోంది. సుమారు 30 నిమిషాలకు పైగా చంద్రబాబు, మోదీ ముఖాముఖీ భేటీ అయ్యారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగినట్లు సమాచారం. చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు కూడా ప్రధానిని కలిశారు. ప్రధానితో చంద్రబాబు భేటీ సందర్భంగా ఆసక్తికర సన్నివేశం జరిగింది. టీడీపీ ఎంపీ అప్పలనాయుడిని భోగాపురం విమానాశ్రయం ఉన్న స్థానిక ఎంపీ అంటూ ప్రధాని మోదీకి ఆత్మీయంగా పరిచయం చేశారు. 'అప్పలనాయుడు నాకు తెలుసు... ఆయన ప్రతిరోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారు' అంటూ ఎంపీని ప్రధాని అభినందించారు. ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర మంత్రి పీయుష్ గోయల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 50 నిమిషాలు పాటు జరిగిన సమావేశంలో ఏపీకి కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులు, పొగాకు, ఆక్వా రైతుల సమస్యలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఆపై కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు.

### లాఠీలు కాంగ్రెస్‌కు కొత్త కాదు. దేశాన్ని దోచుకుంటుంటే

# చూస్తూ ఊరుకోం



**వికారాబాద్, జులై 22:** అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. (బుధవారం) కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను ఆ పార్టీ నాయకులు అమ్ముకుని.. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. ఆడపిల్లలపై దాడి చేశారని.. విద్యార్థుల తలలు పగలగొట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడం లేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియదన్నారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని చెప్పుకొచ్చారు. ఖర్గేను నియమించారు తప్ప పదవులు తీసుకోలేదని చెప్పుకొచ్చారు.

### బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత..

# రామచందర్ రావు అరెస్ట్



**హైదరాబాద్, జులై 22 :** గాంధీభవన్ ముట్టడికి బీజేపీ పిలుపు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో బీజేపీ నేతలు పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసనకు దిగారు. నేతల అరెస్టుల సందర్భంగా పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. బీజేపీ నాయకుల అరెస్టుపై పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా, ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాసం ఎదుట నిన్న (మంగళవారం) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆందోళన చేశారు. దీనికి నిరసనగా బీజేపీ అగ్రనేతలు గాంధీభవ న్‌ను ముట్టడించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో హై టెన్షన్ నెలకొంది. ఇక, కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయం వద్ద కూడా ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్ కార్యాలయం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. కాంగ్రెస్ నేతలను అడ్డుకునే క్రమంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక



# పోచమ్మ బస్తీల లో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని

**-మంత్రి వివేక్ వెంకటస్వామి కాటా శ్రీనివాస్ గౌడ్ కు వినతి**

**-మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఇమ్రాన్**



(కుత్బుల్లాపూర్ ) బొల్లారం డివిజన్‌లోని పోచమ్మ బస్తీలో ఇంటి నంబర్ 4-122 నుంచి 4-07 వరకు వెళ్లే రహదారి గత నాలుగేళ్లుగా అధ్వాన్నంగా ఉందని పటాన్చెరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు ఎండీ ఇమ్రాన్ ఈరోజు మంత్రివర్యులు వెంకటస్వామి కాటా శ్రీనివాస్ గౌడ్ కు తెలిపారు. వారు సానుకూలంగా స్పందించారని మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఇమ్రాన్ తెలిపారు మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల కోసం తవ్విన రహదారిని పనులు పూర్తయిన తర్వాత సక్రమంగా పూడ్చకపోవడంతో పాటు, ఇప్పటివరకు కొత్త రోడ్డు నిర్మించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, చిన్నారులు రోడ్డుపై ఆడుకోవ డానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఏడాది మహిళలు ఇదే రహదారిపై బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తారని, రోడ్డు దయనీయ స్థితిలో ఉండ టంతో వారు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవు తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పోచమ్మ బస్తీలోని ఈ రహదారికి వెంటనే కొత్త సీసీ రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేసి, ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించాలని ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కోరారు వారు సానుకూలంగా స్పందించారు..

# 296 డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై పాదయాత్ర...



(కుత్బుల్లాపూర్ ) 296 డివిజన్ పరిధిలోని దుందిగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ మెంబర్ శ్రీ లద్దిపేర్ల నర్సింగ్ రావు గౌడ్, దుందిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, ఆకుల ప్రేమ్ కుమార్ పటేల్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా దుందిగల్ సర్కిల్ ఏఈ శ్రీ సురేందర్ నాయక్ గారు, శానిటేషన్ ఏఈ అశోక్ కుమార్ తో కలిసి గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యలు, రోడ్ల మధ్యలో మరియు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లు, రోడ్లపై ఏర్పడిన గుంతలు, మలిపెద్ది బస్తి వెనుక ఉన్న కందకం కట్టుకాలువ సమస్య, కొరివి బస్తిలో బోర్ ఫ్లషింగ్ సమస్య, డ్రైనేజీ మ్యాన్‌హోల్స్, అవుట్‌లెట్స్, నీటి నిల్వలు తదితర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు..ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. సమస్యల పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..ఈ కార్య క్రమంలో పండుగ శ్రీశైలం ముదిరాజ్, ఉదయ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, సిరగల్ల బాబు, ఆకుల మధుసూదన్, ఏలూరి నవీన్ గౌడ్, ఏలూరి సాయి కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేరుకే మహానగరం... చినుకు పడితే చిత్తడి!

**- 17 ఏళ్లుగా సీసీ రోడ్డు లేదు... డ్రైనేజీ వ్యవస్థ లేక నరకయాతన అనుభవిస్తున్న ఇందిరమ్మ కాలనీ వాసులు**



హనుమకొండ, జూలై 22
స్మార్ట్ సిటీ, మహానగరం అంటూ అభివృద్ధి మాటలు చెబుతున్నా... హనుమకొండ జిల్లా కాజీపేట మండలం 49వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ప్రజల పరిస్థితి మాత్రం ఇప్పటికీ దయనీయంగానే ఉంది. కాలనీ ఏర్పడి 17 సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షం కురిసినా రోడ్లు పూర్తిగా బురదమయంగా మారిపోతున్నాయి. అడుగడుగునా గుంతలు, నీరు నిల్వ ఉండటంతో నడిచి వెళ్లడమే కష్టంగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు తరచూ జారి పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, అత్యవసర వైద్య సేవలు కూడా ఈ రహదారుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం కాలనీ ప్రజలకే పరిమితం కాకుండా, సమీప గ్రామాల ప్రజలు కూడా పట్టణానికి వెళ్లేందుకు ఈ మార్గాన్నే ఉపయోగిస్తుండటంతో ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఈ ప్రాంత ప్రజల్లో ఆందోళన మొదలవుతోంది. అనేకసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాలనీ ప్రజల ప్రధాన డిమాండ్లు

-వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి.
- శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.
- వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలి.
- గుంతలను పూడ్చి రహదారులను ప్రయాణానికి అనువుగా మార్చాలి.

ప్రత్యేకంగా వరంగల్ మహానగర పాలక సంస్థ మరియు పట్టణాభివృద్ధి సంస్థ (కుడా)అధికారులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# యాచారం సర్పంచ్ ఫోరం ప్రధాన కార్యదర్శిగా డేరంగుల శంకర్





మంచితనం జర్నలిస్ట్ యాచారం :
యాచారం: యాచారం మండల సర్పంచ్ ఫోరం మండల కార్యవర్గాన్ని బుధవారం మేడిపల్లిలో నిర్వహించిన సర్పంచ్‌ల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మల్కీజ్‌గూడ గ్రామానికి చెందిన డేరంగుల శంకర్‌ను యాచారం మండల సర్పంచ్ ఫోరం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా కొర్ర అరవింద్ నాయక్ (మంతన్ గౌరెల్లి) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నీలం శ్రీవిద్య (కురుమిద్ద), అంబోజి రమేష్ (తులేకుర్ద్), గౌరవ అధ్యక్షులుగా ముచ్చర్ల సుగుణ సంపత్ (నకర్త మేడిపల్లి) ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా బోడ కృష్ణ (సింగారం), కిషన్ నాయక్ (నల్లవెల్లి), కోశాధికారిగా రమేష్ నాయక్ (కేసీ తండా), సహాయ కార్యదర్శిగా తొట్ట రమేష్ (చింతపట్ల) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా లిఅనిత శరణం (యాచారం), ఝాన్సీ రమేష్ (తాడిపత్రి), చైతన్య రాజు (నానక్‌నగర్), వెన్నెల శేఖర్ (కొత్తపల్లి)లిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డేరంగుల శంకర్‌కు పలువురు సర్పంచ్‌లు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు విజయకుమార్, బెల్లీ అశోక్, నక్క అలివేలు వెంకటేష్, రాజు,మంగా జంగయ్య, కౌసల్య జగదీష్ పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

**-నియోజకవర్గ ఇన్చార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి**



(కుత్బుల్లాపూర్ ) కుత్బుల్లాపూర్ భగత్ సింగ్ నగర్‌లోని నారాయణ రెడ్డి నివాసానికి వెళ్లిన కొలన్ హన్మంత్ రెడ్డి, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ బలోపేతానికి నారాయణ రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆయన అకాల మరణం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కొలన్ హన్మంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆయన ఆత్మకు సద్గతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు భగత్ సింగ్ నగర్ కాలనీ నివాసితులు పాల్గొని నారాయణ రెడ్డికి నివాళులు అర్పించారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి పునాది లాంటిది.

**-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



(కుత్బుల్లాపూర్ )
కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన ఈరోజు షాపూర్ నగర్‌లోని వారి నివాసంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు 'సర్ ఓట్ మ్యాపింగ్' కార్యక్రమానికి సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది..ఈ సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'సర్ ఓట్ మ్యాపింగ్' కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, బూత్ స్థాయి కార్యకలాపాలపై నాయకులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజలకు చేరువై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు,బిఎల్వోలతో సమన్వయం పరుచుకుంటూ నూతన ఓట్లను నమోదు చేయుటతో పాటు నకిలీ ఓట్ల తొలగింపునకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలికిన మండల సమ్మయ్య ముదిరాజ్



వరంగల్, జూలై 22 తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వరంగల్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్ఐటీ గెస్ట్ హౌస్‌లో తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మండల సమ్మయ్య ముదిరాజ్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. అనం తరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# టీజీ రెడ్కో డీఈ ముత్యం వెంకటరమణ ఇంట్లో ఏసీబీ సోదాలు - అక్రమ ఆస్తుల చిట్టా 100 కోట్లకు పైనే!

హైదరాబాద్: తెలంగాణలో అవినీతి అధికారుల పై అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక ఫోకస్ పెట్టి ంది. గత ఏడాది కాలంగా ఆదాయానికి మించి న ఆస్తుల వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఏసీబీ, వరుస దాడుల చేస్తోంది. ఈ క్రమంలో భారీ మొత్తంలో అక్రమ సొత్తు వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబా ద్ కేంద్రంగా పలువురు అధికారులపై నమోదైన అక్రమాస్తుల కేసులు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీ యాంశంగా మారాయి. ఏసీబీ తనిఖీలు చేపట్టిన అనేక ప్రాంతాల్లో అవినీతి అధికారుల అక్రమ ఆస్తుల చిట్టా 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇటీవల కాలంలో భారీగా అక్రమాస్తులు కూడబెట్టిన ఇంజనీరింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలకు చెందిన అధికారులపై దాడులు నిర్వహించి, కోట్లాది రూపాయల ఆస్తులను వెలికితీస్తూ వస్తోంది. ఇవాళ ఉదయం నుంచి రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఈ ముత్యం వెంకటరమణ ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేస్తోంది. భారీగా నగదు, అక్రమ



ఆస్తులను గుర్తించారు. పది ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు : డీఈ ముత్యం వెంకటరమణ ఇళ్లు, కార్యాలయాల్లో సోదాల్లో నగదు, డైమండ్స్, బంగారు, వెండి ఆభరణాలతో పాటు కమర్షియల్ బిల్డింగ్స్?, నాలుగు రెసిడెన్సియల్ ప్లాట్లను గుర్తించారు. వెంకటరమణ భార్య పేరిట రెసిడెన్సిషన్? అపార్టుమెంట్ నిర్మాణాల ను గుర్తించారు. ఉదయం నుంచి మొత్తంగా 10 ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. విలువైన ఫర్నీచర్, వస్తువులు : ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ ఆధ్వర్యంలో సోదాలు జరుగుతున్నాయి. సాంకే తిక పరిజ్ఞానం ఉపయోగించి బ్యాంకు ఖాతాలు, భూపత్రాలపై ఆరాతీస్తున్నారు. డీఈ ఇంట్లో గుర్తించిన విలువైన ఫర్నీచర్, వస్తువులు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నట్లు భావిస్తు న్నారు. ఇప్పటివరకు డీఈ వెంకటరమణకు చెందిన నివాసాల్లో చేసిన సోదాల్లో ప్లాట్లు, కమర్షియల్ బిల్డింగ్స్, అతని భార్య పేరిట చేస్తోన్న అపార్ట్‌మెంట్ నిర్మాణాల గుర్తించినట్లు డీఎస్పీ మాజిద్ అలీఖాన్ వెల్లడించారు. వందల కోట్ల ఆస్తులు? : డీఈ ముత్యం వెంకటరమణ నివాసాల్లో పెద్ద మొత్తంలో నగదు, భారీగా బంగారం, వెండి ఆభరణాలు, డైమండ్స్, విలువైన కార్లు, బ్యాంకు లాకర్?లో ఉన్న మొత్తాన్ని అధికారులు లెక్కిస్తున్నారు. బహిరంగ మార్కెట్?లో వందల కోట్ల రూపాయలు ఉండే అవకాశం ఉందని అవినీతి నిరోధక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సోదాలు రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉంది. అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెబుతున్నారు.

# ఆస్పత్రి నుంచి ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి డిశ్చార్జ్

హైదరాబాద్, జులై 22: ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. మహిళా ట్రైనీ ఐపీఎస్ కేసులో ఉదయ్ ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. రెండు రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందిన ఉదయ్ (బుధ వారం) డిశ్చార్జ్ అయ్యారు. ఉదయ్ పేరుతో సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ఆయన కోలుకున్న తర్వాత వాంగ్మూలాన్ని నమోదు చేసే అవకాశం ఉంది. మరోవైపు తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేవేయాలంటూ తెలంగాణ హైకోర్టును ఉదయ్ కృష్ణారెడ్డి ఆశ్రయించారు. ట్రైనీ ఐపీఎస్ క్వాష్ పిటిషన్‌పై సోమవారం(జులై 27) విచారణ చేపడతామని న్యాయస్థానం తెలిపిం ది. అప్పటి వరకు ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరగా.. అందుకు హైకోర్టు నిరాకరించిం ది. కాగా, హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక



వేధింపులకు సంబంధించి అత్తాపూర్‌లో నమోదైన కేసును ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు పోలీసు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఉన్నతాధికారుల నిర్ణయంతో తదుపరి దర్యాప్తును షీటీమ్స్‌కు అప్పగించారు. షీటీమ్స్ డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో జాతీయ పోలీస్ అకాడమీకి చేరుకున్న షీటీమ్స్ డీసీపీ.. మహిళా ట్రైనీ ఐపీఎస్ వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నారు. పోలీసు అధికారుల సమక్షంలో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు.

# అదుపుతప్పి మూడు వాహనాలను ఢీకొన్న వాటర్ ట్యాంకర్.. ఒకరి మృతి




రంగారెడ్డి, జులై 22: జిల్లాలోని నార్సింగి–పుప్పాలగూడ టోల్‌గేట్ వద్ద వాటర్ ట్యాంకర్ బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన ట్యాంకర్.. బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళు న్న సుశీల్ కుమార్(28) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి సురేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం తర్వాత అదుపు తప్పిన ట్యాంకర్ మరో కారు, స్కూటీని కూడా ఢీ కొట్టింది. దీంతో మొత్తం మూడు వాహనాలను వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. సమాచారం అందిన వెంటనే నార్సింగి పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ట్యాంకర్ డ్రైవర్ రంజిత్ సింహాను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని స్వా ధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. అలాగే గాయపడిన సురేష్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. సుశీల్ మృతి సమాచారాన్ని కుటు ంబసభ్యులకు తెలియజేశారు. ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ గాంధీభవన్ ముట్టడికి యత్నించిన బీజేపీ నేతలు

హైదరాబాద్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద రాహుల్ గాంధీ నేతృత్వంలో ధర్నా చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ గాంధీ భవన్ ముట్టడికి యత్నించింది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు నేతృత్వంలో పార్టీ రాష్ట్ర కార్యాల యం నుంచి గాంధీ భవన్ భవన్ ముట్టడికి బయల్దేరిన కాషాయ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం సమీపంలో బారికేడ్లు వేసి బీజేపీ నేతలను నిలువరించారు. దీంతో బీజేపీ రాష్ట్ర కార్యాల యం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కాషాయ శ్రేణులకు పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, వాగ్వాదం చోటు చేసుకుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో పాటు కాషాయ శ్రేణులను అరెస్ట్ చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్?కు తరలించారు. మరోవైపు బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు గాంధీ భవన్ వద్ద ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీలను చించివేశారు. లోక్ భవన్‌ను ముట్టడించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు



రామచందర్ రావు అన్నారు. రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు. ప్రతిపక్ష నేతగా చర్చకు రమ్మంటే పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ శక్తులు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. విదేశీ కుట్రలకు రాహుల్ గాంధీ వత్తాసు పలుకు తున్నారని మండిపడ్డారు. బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నం : బీజేపీ నేతలు గాంధీభవన్ ముట్టడిని నిరసిస్తూ పోటీగా బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నించాయి. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు బీజేపీ ఆఫీస్ ముట్టడికి యత్నంచడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలోనే బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పరస్పరం ఒకరిపైకి ఒకరు కర్రలు, రాళ్లు రువ్వుకున్నారు. ఈ దాడిలో ఓ మహిళా కానిస్టేబుల్ కాలికి గాయమైంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నేతలను పోలీసులు అదుపులోకి ముట్టడులతో భారీగా ట్రాఫిక్ జామ్? ఏర్పడింది. నాంపల్లి నుంచి ఎంజీబీఎస్? వెళ్లే మార్గంలో వాహనాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# కాంగ్రెస్ చలో లోక్‌భవన్ ఉద్రిక్తం పీసీసీ చీఫ్, మంత్రుల అరెస్ట్

హైదరాబాద్: దిల్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "చలో లోక్‌భవన్" ర్యాలీ స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు చేపట్టిన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో పోలీసులు మధ్యలోనే అడ్డుకుని కాంగ్రెస్ ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి లోక్‌భవన్ పరిస రాలను పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దిల్లీలో నిన్న రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతల అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ర్యాలీని దృష్టిలో



ఉంచుకుని నెక్లెస్ రోడ్డు నుంచి లోక్‌భవన్ వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మొదలైన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో ప్రధాన కూడలి వద్దే పోలీసులు అడ్డుకున్నారు. ముందే మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు ర్యాలీని నిలిపివే శారు. పోలీసుల అడ్డుకట్టను దాటేందుకు కొందరు కార్యకర్తలు ప్రయత్నించ డంతో స్వల్పంగా ఉద్రిక్తత నెలకొంది. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అప్పటికే మోహరించి న పోలీసు బలగాలకు అదనంగా పంజాగుట్ట పోలీసు స్టేషన్ నుంచి సిబ్బందిని, మహిళా కానిస్టేబుళ్ల ను రప్పించి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇదే సమయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబీర్ అలీ సహా పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులను నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. మిగిలిన నాయకులను పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు తరలించారు. కొద్దిసేపటి తరువాత వీళ్లను పోలీసులు విడుదల చేశారు. "రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం, మహిళ అని చూడకుండా ప్రియాంక గాంధీని తోపులాటతో అరెస్టు చేశారు. పోలీసులు ప్రజాస్వామ్యం మంటగలిసే విధంగా వ్యవహరించారు. మోదీ నీట్ పరీక్షలు సక్రమంగా నిర్వహించ లేకపోయారు. ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పటివరకు రాజీనామా చేయలేదు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. పోలీసులతో రాజ్యాంగాన్ని నడుపుతామంటే భారతదేశంలో కుదరదు" – మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షుడు కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి నిరసన : దిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిరసన తెలిపారు. కొడంగల్?లో తననివాసం నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యకర్తలు, కొడంగల్ ప్రజలు పాల్గొన్నారు. హనుమకొం డలో నిరసన : ఏఐసీసీ పిలుపు మేరకు హనుమకొండలో చేపట్టిన నిరసనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఖమ్మంలో భారీ ర్యాలీ : రాహుల్‌గాంధీ శ్రేణుల భారీ ర్యాలీ చేపట్టారు. ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీ చేశారు. ర్యాలీలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణలో అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఆమోదం

హైదరాబాద్, జులై 22 :

తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా వడ్ల కొనుగోలు చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న కొనుగోలు లక్ష్యానికి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో రైతులకు పెద్ద ఊరట లభించనుంది. కేంద్ర ప్రభుత్వం సవరించిన వరి కొనుగోలు అంచనాను బియ్యం రూపంలో 43 లక్షల మెట్రిక్ టన్నులు గా నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా తెలంగాణలో రైతులు పండ ించిన ధాన్యానికి మరింత మార్కెట్ భరోసా లభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించింది. ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వాహనాల స్థాన నిర్ధారణ వ్యవస్థ



(అమలుపై కూడా కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలోని అన్ని అర్హత గల వాహనాల్లో వీఎల్టీఎస్ వ్యవస్థను పూర్తిగా అమలు చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. ఈ వ్యవస్థ ద్వారా వాహనాల కదలికలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించే అవకాశం ఉండటంతో భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయి.

# రేషన్‌దారులకు కేవైసీ కష్టాలు.

వరంగల్: రేషన్‌దుకాణాలలో లబ్ధిదారులు కేవైసీ చేసుకోవ డానికి సాంకేతిక సమస్యలు అడ్డువస్తున్నాయి. ఇప్పటి వరకు కేవైసీ చేసుకొని వారు ఈనెల 31వతేదీలోగా చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అనేక మంది రేషన్ దుకాణాలకు వెళ్లి ఆధార్‌కార్డు నెంబర్ నమోదు చేస్తే అది ఓపెన్ కావడంలేదని చెబుతున్నారు. ఆధార్ కార్డుకు



సంబంధించిన వెబ్‌సైటులోనే సమస్య ఉంద ని అంటున్నారు. జిల్లా అంతటా ఇదే సమస్య ఉందని చెబుతున్నానరు. దీంతో కేవైసీ కోసం వచ్చిన వారు నిరాశతో వెనక్కి వెళ్లిపోయారు. ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లలకు కేవైసీ చేయడానికి వస్తే కావడంలేదని లబ్ధిదారులు తెలిపారు. ఇలా అయితే వారి పేరిట వచ్చే రేషన్ పోతుందా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 509 రేషన్ దుకాణాలలో వేలల్లో ఐదేళ్లలోపు పిల్లలుంటారు. వారి పరిస్థితి ఎంటనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈవిషయంపై జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్యను వివరణ కోరగా ఆందోళన అవసరంలేదన్నారు. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఆ వయస్సు పిల్లలవి కేవైసీ కాకుంటే పోతాయని ఏవీ చెప్పలేదని స్పష్టం చేశారు.

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి పిటిషన్‌పై విచారణ వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్: ట్రైనీ ఐపీఎస్ఉదయకృష్ణారెడ్డి పిటిషన్?పై విచా రణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసిం ది. కేసుకు సంబంధించిన వివరాలు సమర్పి ంచాలంటూ పోలీసులను ఆదేశించింది. పిటిష నర్ ట్రైనీ ఐపీఎస్?గా ఉన్నారని అప్పటి వరకు తదుపరి చర్యలు చేపట్టకుండా పోలీసులను ఆదేశించాలంటూ ఆయన తరఫు న్యాయవాది కోరినా హైకోర్టు అంగీకరించలేదు. తనపై నమోదైన కేసును కొట్టేయాలంటూ ఉదయకృష్ణా రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. తప్పుడు ఆరోపణలతో పోలీసులు కేసు నమోదు చేశారని ఆ కేసును కొట్టేవేయాలంటూ పిటిషన్‌లో కోరారు. మహిళా భద్రతా విభాగానికి కేసు పర్యవేక్షణ బాధ్యతలు : నేషనల్ పోలీస్




అకాడమీలో (ఎన్‌పీఏ) మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసు రోజుకో కీలక మలుపు తిరుగుతోంది. కేసు పర్యవేక్షణ బాధ్యతను ఉన్నతాధికారులు మహిళా భద్రతా విభాగానికి అప్పగి ంచారు. షీటీమ్స్ డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు కొన సాగనున్నట్టు సమాచారం. సోమవారం ఉదయం అప స్మారక స్థితిలో ఎస్సార్ నగర్‌లోని ప్రైవేటు ఆసుప త్రిలో చేరిన నిందితుడు ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృ ష్ణారెడ్డి ఆరోగ్యం కుద ంటపడినట్లు సమాచారం. బుధవారం ఆయన్ను హాస్పిటల్? నుంచి డిశ్చార్జి చేయనున్నట్టు తెలిసింది. మరోవైపు ఉదయ్?కృష్ణారెడ్డి పిటిషన్?పై విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. తనపై ఉదయ్ కృష్ణారెడ్డి లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లుగా మహిళా ట్రైనీ ఐపీఎస్ చేసిన ఫిర్యాదుతో అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విధితమే. అనంతరం తన ఆత్మహత్యకు బాధితురాలితో పాటు నలుగురు వ్యక్తులు కారణమంటూ నిందితుడి పేరుతో ఉన్న సూసైడ్ నోట్‌ను పోలీసులు ఆయన ఎలాంటి విషపదార్థం తీసుకోలేదని మెడికల్ చెకప్?లో తేలడంతో కేసు మరో మలుపు తిరిగింది. నిందితుడు కోలుకున్నాక వివరాలు సేకరించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేయనున్నారు.

TGTEL/25/A4111
జర్నలిస్ట్ మంచితనం దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY



# ఒకరు కళ్లముందు, మరొకరు పరారీలో - మాజీ మంత్రి, మాజీ స్పీకర్‌పై ఎందుకు చర్యలు లేవు

**అమరావతి, జులై 22 :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసుల్లో పోలీసుల ఉదాసీనతపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రోడ్డు ప్రమాద కేసులో తన కుమారుడిని తప్పించే కుట్రలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును, ఫోర్జరీ, అక్రమ భూ రిజిస్ట్రేషన్ కేసులో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయడం లేదన్న చర్చ నడుస్తోంది. అరెస్టు కాకుండా మార్గాలు వెతుక్కునేలా, కావాలనే సమయమిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోర్టు కూడా రక్షణ కల్పించకపోతే ఇక తప్పదన్నట్లు అప్పుడు అరెస్ట్ చేస్తారా అంటూ పెదవి విరుస్తున్నారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సీదిరి అప్పలరాజు, అప్పటి స్పీకర్ తమ్మినేని సీతారాం ఇద్దరూ వేర్వేరు కేసుల్లో నిందితులు. కానీ పోలీసులు వారిని ఇంకా అరెస్టు చ . సీదిరి అప్పలరాజు కళ్ల ముందే కనిపిస్తున్నా ఎందుకు అరెస్టు చేయకుండా తాత్సారం చేస్తున్నారు. ఆయన ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తమ్మినేని సీతారాం, ఆయన కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు. కానీ అరెస్టు చేయకుండా వారు తప్పించుకుని పారిపోయేందుకు పోలీసులే పరోక్షంగా అవకాశం ఇచ్చారన్న విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి.సీదిరి అప్పలరాజు కళ్లముందే ఉన్నా: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ






రోడ్డు ప్రమాద ఘటనలో గౌరెల కాపరి దానయ్య మరణానికి కారణం సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ. అతడిని కేసు నుంచి తప్పించేందుకు అప్పలరాజు కుట్ర చేశారు. తన కుమారుడికి బదులుగా సిద్ధార్థ త్యాడిని ఈ కేసులో ఇరికించారు. అలాగే అతడిని జైలుకు పంపేందుకు ప్రయత్నాలు చేశారు. అదే విధంగా బాధిత కుటుంబాన్ని ప్రలోభ పెట్టారని, ప్రమాదానికి కారణమైన బైక్?ను తప్పించి నేరం కప్పిపుచ్చేందుకు చూశారని సీదిరి అప్పలరాజుపై పోలీసులు కేసు పెట్టారు. అప్పలరాజును ఏ3గా, ఆయన అనుచరుడు అల్లు రమణను ఏ4గా వారం క్రితమే చేర్చారు. అప్పలరాజు పలాసలోనే ఉన్నా ఇంతవరకు పోలీసులు ఎందుకు అరెస్టు చేయలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.బెయిల్ పిటిషన్లు వాయిదా: గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పనిచేశారు. వారిద్దరూ సోమవారం అప్పల రాజు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. కానీ పోలీసులు మాత్రం అప్పలరాజును అరెస్టు చేసే ఆలోచనలో ఉన్నట్టు కనిపించడం లేదు. ముందస్తు బెయిల్ కోసం అప్పలరాజు సోంపేట ఆరో అదనపు జిల్లా కోర్టులో ఈనెల 20న పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణను బుధవారానికి వాయిదా వేశారు. అదే న్యాయస్థానంలో అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దాని పైనా మంగళవారం వాదనలు జరగ్గా, అదనపు జిల్లా జడ్జి విచారణ బుధవారానికి వాయిదా వేశారు.తీరిగ్గా వాహనం పిలిపించుకుని పరారు: నకిలీ పత్రాలతో 4 కోట్ల రూపాయల భూమి కొట్టేసిన వ్యవహారంలో మాజీ స్పీకర్ తమ్మినేని కుటుంబం పాత్రను నిర్ధారించే సాక్ష్యాధారాల్ని పోలీసులు సేకరించారు. పోలీసులు న్యాయ సలహా తీసుకుని తమ్మినేని సీతారాం, ఆయన సతీమణి వాణి, కుమారుడు శ్రీరామ చిరంజీవి నాగులను నిందితులుగా చేర్చారు. అలా కేసు పెట్టేటప్పుడే నిందితులు పరారుకాకుండా వారిపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.కేసు నమోదయ్యాక వెంటనే వారిని పోలీసులు అరెస్టు చేయాలి, అలా చేయకుండా నిందితులు పరారయ్యేందుకు తగినంత సమయం పోలీసులే ఇచ్చారు. తీరిగ్గా వాహనం పిలిపించుకుని తమ్మినేని, ఆయన భార్య, కుమారుడు పరారయ్యారు. ప్రస్తుతం నిందితులంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. ఆ కేసులో ఏ13గా ఉన్న హిరమండలం సబ్ రిజిస్ట్రార్ బి.అరుణ మంగళవారం విచారణకు హాజరు అయ్యారు. ఆమె పై శాఖాపరమైన విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా రిజిస్ట్రార్‌ను శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు.

# అమరావతి అభివృద్ధిలో రైతుల సహకారం కీలకం



**గుంటూరు, జులై 22:** అమరావతి రైల్వే లైన్, ఇన్నర్ రింగు రోడ్డు, రాజధాని రేడియల్ రోడ్లకు భూ సమీకరణకు సంబంధించి తాడికొండలో సీఆర్డీఏ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2015లో భూ సమీకరణ మొదలైనా.. పనులు మాత్రం 2018లో మొదలయ్యాయని తెలిపారు. జగన్ హయాంలో ఐదేళ్లు పనులు జరగలేదన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. నిర్మాణాలు పూర్తైన భవనాలను అతి త్వరలోనే వినియోగంలోకి తెస్తున్నామని తెలిపారు. ఇప్పుడు రైల్వే లైన్, రింగు రోడ్డు కోసం భూములు అవసరమని, రైతులు త్వరగా భూ సమీకరణకు వస్తే పనులు చేపడతామని చెప్పారు. తాడికొండ నుంచి రాజధాని వెళ్లే రోడ్డు పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు.తాడికొండ, కంతేరు, మోతడక, కొప్పురావూరు గ్రామాల మీదుగా ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే ట్రాక్ వెళ్తుందని మంత్రి తెలిపారు. ల్యాండ్ అక్విజిషన్‌కు వెళ్లాలా లేక పూలింగ్‌కు వెళ్లాలా అనే దానిపై రైతుల అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. గ్రామసభలో మెజారిటీ రైతులు ల్యాండ్ పూలింగ్‌కు అంగీకారం తెలిపారని చెప్పారు. 50 ఎకరాల భూమికి రైతులు ఇప్పటికే పత్రాలు సమర్పించారని.. వారి సందేహాలన్నింటికీ ప్రభుత్వం సమాధానం ఇచ్చిందన్నారు. రైతులకు అనువైన చోటే రిటర్న్ ప్లాట్లు ఇస్తామని వెల్లడించారు. రెండు, మూడు లేఅవుట్ డిజైన్లు చూపించి రైతుల అభిప్రాయం మేరకు ప్లాట్లు కేటాయిస్తామన్నారు.

# సీదిరి అప్పలరాజు కుమారుడి ప్రమాదం కేసు

**శ్రీకాకుళం, జులై 22:** వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ బైక్‌తో ఢీ కొట్టిన ఘటనలో మృతిచెందిన దానయ్య కుటుంబాన్ని మంత్రి కొలుసు పార్థసారథి పరామర్శించారు. (బుధవారం) పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. గొర్రెల కాపరి సంఘం ద్వారా రూ.3 లక్షలు, తన తండ్రి పేరున ఉన్న కేపీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరో రూ.2 లక్షలు కలిపి మొత్తం రూ.5 లక్షల నగదును కుటుంబానికి అందజేశారు. దానయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. న్యాయం జరిగే వరకు కూటమి ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబ సభ్యుల



సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి.. అవసరమైన మేరకు అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని తెలిపారు. దానయ్య కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ - భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానం


**ఢిల్లీ:** ఢిల్లీలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదీతో సుమారు అరగంటకుపైగా సమావేశమయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మితమైన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానా శ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానిని సీఎం ఆహ్వానించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు ఆగస్టు 1న భోగాపురం ఎయిర్?పోర్ట్?ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చ జరిగినట్లు సమాచారం.అలానే స్థానిక ఎంపీ అంటూ కలిశెట్టి అప్పలనాయుడిని ప్రధానికి సీఎం పరిచయం చేయగా అప్పలనాయుడు నాకు తెలుసు. ఆయన రోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారని ప్రధాని బదులిచ్చారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్, శ్రీనివాసవర్మ, ఎంపీలు



శ్రీకృష్ణదేవరాయలు, అప్పలనాయుడు ప్రధానిని కలిశారు. హస్తిన పర్యటనలో ఉన్న చంద్రబాబు కేంద్రమంత్రులు అమిత్ షా, మనోహర్ లాల్ ఖట్టర్ తో భేటీ కానున్నారు. అదేవిధంగా పీయూష్ గోయల్, సీఆర్ పాటిల్?ను కలవనున్నారు.ప్రధానితో భేటీ అనంతరం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, పీయూష్ గోయల్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఖట్టర్‌ను కలిశారు. అనంతరం కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం అనంతరం కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. పోలవరం, జల్ జీవన్ మిషన్‌పై చర్చించారు. పోలవరం ప్రాజెక్టు వర్క్ స్టాప్ ఆర్డర్‌ని పూర్తిగా ఎత్తివేసేలా చూడాలని సీఎం కోరారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు రావాలని పాటిల్‌ను చంద్రబాబు ఆహ్వానించారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో పోలవరం ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదనల పురోగతిపైనా మాట్లాడారు.

# తమ్మినేని సీతారాంకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేం

**అమరావతి, జులై 22 :** ఫోర్జరీ, అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో వైఎస్సార్సీపీ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు హైకోర్టు షాకిచ్చింది. ఆయనకు, ఆయన కుటుంబసభ్యులకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని స్పష్టం చేసింది. డబ్బులిచ్చి ఆస్తి కొన్నట్లు ఆధారాలు చూపించాలని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను ఈనెల 29కి న్యాయస్థానం వాయిదా వేసింది.మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఆయన సతీమణి వాణి, కుమారుడు వెంకట శ్రీరామ్ చిరంజీవి నాగులకు హైకోర్టులో చుక్కెదురైంది. ఫోర్జరీ డాక్యుమెంట్లతో రూ.4 కోట్లు విలువైన భూమిని నాగు పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ నమోదైన కేసులో నిందితులకు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో అరెస్ట్ నుంచి తమకు రక్షణ కల్పించాలంటూ దాఖలైన పిటిషన్?ను న్యాయస్థానం తోసిపుచ్చిందిఈ వ్యవహారంలో కట్టా జయకిశోర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకే శ్రీకాకుళం పోలీసులు కేసు నమోదు చేశారు. కేసును కొట్టేయాలంటూ పిటిషనర్లు వేసిన క్వాష్ పిటిషన్‌లో అరెస్ట్




నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. అరెస్ట్ గురించి ఆందోళన ఉంటే ముందస్తు బెయిలు పిటిషన్ వేసుకోవాలని న్యాయస్థానం సూచించింది. విచారణను ఈనెల 29కి వాయిదా: ఆ ఆస్తి విలువ ఎంత, ఎంతకు కొనుగోలు చేశారు, చెక్కు ఇచ్చారా? నగదు బదిలీ చేశారా? స్థలం కొనుగోలుకు సొమ్ము చెల్లించినట్లు ఆధారాలను హైకోర్టు ముందుంచి నిజాయతీని నిరూపించుకోవాల్సిన బాధ్యత పిటిషనర్ల పైనే ఉందని హైకోర్టు తేల్చి చెప్పింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ఇరుపక్షాలను ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వై.లక్ష్మణరావు మంగళవారం ఈ ఉత్తర్వులు ఇచ్చారు.ఫోర్జరీ సెక్షన్ చెల్లదు: పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది సి.రఘు వాదనలు వినిపించారు. 'శ్రీకాకుళం శివారు చాపురం పంచాయతీ పరిధిలోని భూమిని రజని అనే మహిళ నుంచి తమ్మినేని నాగు కొన్నారని చెప్పారు. ఇందుకోసం వివిధ సందర్భాల్లో 37 లక్షల రూపాయలు చెల్లించారని వాదించారు. సొమ్ము చెల్లించారనడానికి రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఆధారమన్నారు. మరణ ధ్రువపత్రం, కుటుంబసభ్యుల ధ్రువపత్రం సృష్టించడంలో పిటిషనర్లకు సంబంధం లేదు కాబట్టి ఫోర్జరీ సెక్షన్ చెల్లదని వాదించారు.మిగిలిన సెక్షన్లు ఏడేళ్లలోపు జైలు శిక్షకు వీలున్నవే కాబట్టి సెక్షన్ 35 సబ్ సెక్షన్ 3 ప్రకారం నోటీసిచ్చి వివరణ తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని కోరారు. కోట్ల రూపాయల ఆస్తిని కాజేసేందుకు పిటిషనర్లు, మరికొందరితో కలిసి కుట్రపూరితంగా వ్యవహరించారని పోలీసులు తరఫున పీపీ మెండ లక్ష్మీనారాయణ తన వాదనలు వినిపించారు. తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించడంలో వీరి పాత్ర ఉందన్నారు. పిటిషనర్లు క్రిమినల్ చర్యలను సివిల్ వివాదంగా మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు.

# పిల్లలను చదివించే ప్రతి తల్లికీ నా వందనం



**అమరావతి, జులై 22:** రాష్ట్రవ్యాప్తంగా 'తల్లికి వందనం' నిధులను కూటమి ప్రభుత్వం (బుధవారం) విడుదల చేయనుంది. అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు జమ చేయనుంది. తల్లికి వందనం నిధుల విడుదల సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఏ ఒక్క చిన్నారీ విద్యకు దూరం కాకూడదనేది కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. 'పిల్లలే మన సంపద. వారి చదువులే మనకు తరగని ఆస్తి. విద్యే మన రాష్ట్రానికి వెలకట్టలేని పెట్టుబడి' అని చెప్పుకొచ్చారు.ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు చదివితే అంతమందికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇచ్చేలా తల్లికి వందనం పథకాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. వరుసగా రెండో ఏడాది తల్లికి వందనం నిధులను విద్యా సంవత్సరం ఆరంభంలోనే విడుదల చేశామన్నారు. తల్లికి వందనం ద్వారా ఈ ఏడాది 67.47 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. 42.70 లక్షల మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.10,120.78 కోట్లు జమ చేస్తున్నామన్నారు. నేటి నుంచి ఈనెల 24 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 'పిల్లలను చదివించే ప్రతి తల్లికీ నా వందనం' అని ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు.

# తమ్మినేని సీతారాం భూ భాగోతాలపై విచారణ చేస్తున్నాం

**అమరావతి, జులై 22 :** వైసీపీ నేత తమ్మినేని సీతారాం భూ భాగోతాలు ఇంకా చాలా ఉన్నాయని.. అవన్నీ కూడా విచారణ జరపమని ఆదేశాలిచ్చామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు (అశ్రా పేర్కొన్నారు. స్పీకర్‌గా గొప్ప గొప్ప ఉపన్యాసాలు ఇచ్చి ఇంత దారుణాలకు ఒడిగొడతారా? అని ప్రశ్నించారు. ఈరోజు(బుధవారం) అమరావతి వేదికగా మీడియాతో అచ్చెన్నాయుడు మాట్లాడారు. తప్పు ఎవరు చేసినా చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తన మీద పెట్టింది తప్పుడు కేసులని.. అరెస్ట్ సమయంలో తన ఇంట్లోనే ధైర్యంగా ఉన్నానని స్పష్టం చేవారు. తప్పు చేసిన ఎవరినైనా కచ్చితంగా చట్టప్రకారం శిక్షించటమే కూటమి ప్రభుత్వ విధానమని వ్యాఖ్యానించారు. రాజకీయ కక్ష సాధింపు కోసం ఆదరాబాదరా అరెస్టులు చేయడం తమ సంస్కృతి కాదని తేల్చిచెప్పారు. శ్రీకాకుళం జిల్లా నుంచి జగన్ హయాంలో స్పీకర్‌గా, మంత్రిగా చేసిన వాళ్ల దారుణాలు చూసి నివ్వెరపోయానని వ్యంగ్యంగా అన్నారు.



# ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్తకు సహకారమందించండి:

**విశాఖ :** రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహారశుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ (పీఎంఎఫ్ఎంఈ) పథకం అమలుపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఢిల్లీలో కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఓఎఫ్‌పీఐ) అధికారులతో సమావేశమయ్యారు.రాష్ట్రంలో స్త్రీ నిధి ద్వారా ఏర్పాటు చేసిన పీఎంఎఫ్ఎంఈ యూనిట్లకు కేంద్రం అందించే సబ్సిడీని నేరుగా 'స్త్రీ నిధి' ఖాతాకే జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీంతో రుణాల నిర్వహణ సులభతరమవడంతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలకు



ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు. అలాగే స్త్రీ నిధి ద్వారా మంజూరు చేస్తున్న పీఎంఎఫ్ఎంఈ రుణాలకు వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (ఏఐఎఫ్) నుంచి వడ్డీ రాయితీ వర్తింపజేయాలని ప్రతిపాదించారు. జిల్లా, మండల సమాఖ్యలను జిల్లా వనరుల సంస్థలుగా గుర్తిస్తే పథకం అమలు మరింత సమర్థవంతంగా సాగుతుందని సూచించారు. మంత్రి ప్రతిపాదనలపై కేంద్ర కార్యదర్శి అవినాష్ ప్రకాశ్ జోషి, సంయుక్త కార్యదర్శి దేవేష్ దేవల్ సానుకూలంగా స్పందిస్తూ వాటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.విశాఖ ఎయిర్‌పోర్టులో 'స్వయం' ఉత్పత్తులకు మార్కెట్ అవకాశం : అనంతరం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కలిశారు.

రాష్ట్ర మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తయారవుతున్న 'స్వయం' బ్రాండ్ ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెట్ విస్తరించేందుకు విశాఖపట్నం విమానాశ్రయంలో ప్రత్యేక విక్రయ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకోసం అవసరమైన స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై జీఎంఆర్ విమానాశ్రయ యాజమాన్యంతోనూ మంత్రి చర్చించి స్టాల్ ఏర్పాటుకు సహకరించాలని అభ్యర్థించారు.దీనిపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందిస్తూ విశాఖ విమానాశ్రయంలో 'స్వయం' ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు కోసం అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్యలతో రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళా పారిశ్రామికవేత్తలకు తమ ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు నేరుగా విక్రయించే అవకాశం లభించనుంది. ఫలితంగా వారి ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, ఉపాధి అవకాశాలు మరింత బలోపేతం అవుతాయని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# నీట్ పరీక్షను పూర్తిగా రద్దు చేయడమే ఏకైక పరిష్కారం



**దిల్లీ:** నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో విద్యార్థులు, ప్రజల మనోభావాలను కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా గౌరవించాలని తమిళనాడు సీఎం విజయ్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను పూర్తిగా రద్దు చేయడమే ఈ సమస్యకు ఉన్న ఏకైక పరిష్కారమని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీక్ అంశంపై దిల్లీలో ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనకు విజయ్ తన పార్టీ తరఫున మద్దతు ప్రకటించారు. దిల్లీలో నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన విజయ్, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని చెప్పారు. నీట్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని తాము ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నామని విజయ్ పునరుద్ఘాటించారు. వైద్యవిద్యను రాష్ట్ర జాబితాలో చేర్చడం ఈ సమస్యకున్న శాశ్వత పరిష్కారమని వెల్లడించారు. ఇందుకు న్యాయపరంగా ఏవైనా అడ్డంకులుంటే వాటిని తొలగించే వరకు తాత్కాలికంగా ప్రత్యేక విధానాన్ని తీసుకురావాలని విజయ్ సూచించారు.'నీట్? వంటి పరీక్షలను రద్దు చేయాలంటే, ముందుగా విద్యారంగాన్ని 'రాష్ట్ర జాబితా' పరిధిలోకి మార్చాలి. అదే ఏకైక శాశ్వత పరిష్కారం. ఒకవేళ దీనికి ఏవైనా చట్టపరమైన లేదా విధానపరమైన అడ్డంకులు ఉంటే, రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పించేందుకు మధ్యంతర చర్యగా ఒక 'ప్రత్యేక ఉమ్మడి జాబితా'ను రూపొందించాలి. దీనివల్ల సాధారణ, వైద్య విద్యతో సహా వివిధ అంశాలపై రాష్ట్రాలు పూర్తి అధికారాన్ని వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. శాశ్వత, మధ్యంతర పరిష్కారాల విషయంలో మా దృక్పథం ఇదే. మా పార్టీ ఆవిర్భావ సమయంలో విద్యా పురస్కారాల ప్రదానోత్సవంలోనే ఈ విషయాన్ని బలంగా నొక్కి చెప్పాం.'- విజయ్, తమిళనాడు ముఖ్యమంత్రివిద్యార్థుల అరెస్టుతో భగ్గుమన్న విపక్షాలుఇక, పేపర్ లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ గత కొద్దిరోజులుగా దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టింది. అయితే, ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. దీంతో సీజ్జేపీ చేపట్టిన నిరసన కార్యక్రమం తీవ్ర రూపం దాల్చింది. చలో పార్లమెంటుకు సీజేపీ పిలుపునివ్వడంతో సోమవారం నాటికి వేల మంది దిల్లీకి చేరుకున్నారు. సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారికేడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వారిని అడ్డుకునేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసనకారులు, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణ వాతావరణంతో పలుచోట్ల పోలీసులు, ఇటు ఆందోళనకారులు గాయపడ్డారు.అయితే, ఈ తీవ్రమైన ఘర్షణ వాతావరణంతో ఆ ప్రాంతంలో చాలా మందికి రక్తమోడుతున్న వీడియోలు వైరలయ్యాయి. మరోవైపు, నిరసనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర ప్రభుత్వం సీజేపీతో చర్చలు జరిపింది. కేంద్ర మంత్రి నడ్డాతో జరిగిన చర్చల్లో తమ డిమాండ్లపై సానుకూల స్పందన వచ్చినట్లు సీజేపీ తెలిపింది. అయితే, ఈ డిమాండ్లలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కీలకం కావడం గమనార్హం. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కీలకం కావడం ఇక ఆందోళనలకు కేంద్ర బిందువుగా నిలిచిన మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిసి సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు తెలిసింది. అయితే అందుకు సంబంధించిన వివరాలేమీ తెలీలేదు.మరోవైపు, శాంతియుతంగా నిరసనలు చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. ట్విట్టర్ వేదికపై కేంద్రప్రభుత్వాన్ని విమర్శిస్తూ పోస్టులు పెడుతున్నాయి. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, బంగాల్? మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తదితర ప్రముఖులు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# నీట్ పేపర్ లీక్‌పై పాట్నాలో విద్యార్థుల నిరసన హింసాత్మకం



**పాట్నా:** నీట్ పేపర్ లీక్ అంశం దేశవ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది. తాజాగా పాట్నాలో పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా విద్యార్థులు నిరసన చేపట్టగా అది హింసాత్మకంగా మారింది. పోలీసులు, విద్యార్థుల మధ్య చెలరేగిన ఘర్షణలో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటన బిహార్ రాజధాని పాట్నాలో బుధవారం జరిగింది. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ పాట్నాలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్‌కు చెందిన అనుబంధ విద్యాసంస్థ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.విద్యార్థులు స్థానిక గాంధీ మైదాన్ నుంచి రాజ్ భవన్ ముట్టడికి బయల్దేరారు. ఈ క్రమంలో గవర్నర్ నివాసానికి మూడు కిలోమీటర్ల దూరంలో విద్యార్థుల్ని పోలీసులు అడ్డుకున్నారు. గాంధీ మైదాన్ సమీపంలోని జేపీ గోలంబర్ వద్ద బారికెడ్లు పెట్టి విద్యార్థుల్ని ఆపేశారు. ర్యాలీ విరమించుకోవాలని విద్యార్థులకు పోలీసులు సూచించారు. అయినప్పటికీ వినిపించుకోని విద్యార్థులు రాజ్‌భవన్ ముట్టడికి బయల్దేరారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థులకు ఘర్షణ చెలరేగింది. విద్యార్థుల్ని అడ్డుకోవడానికి పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లు ప్రయోగించారు. మరికొందరు విద్యార్థులు డాక్ బంగళా చౌరాహా వద్ద ఆందోళన చేశారు.సీజేపీ నిర్వహించిన నిరసనలకు సంబంధించి దిల్లీ పోలీసులు మొత్తం 10 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో నాలుగు, కానాట్ ప్లేస్‌లో మూడు, మందిర్ మార్గ్, బరాఖంబా రోడ్, కర్తవ్యపథ్ పోలీస్ స్టేషన్లలో ఒక్కో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఢిల్లీలో సీజేపీ నిరసన.. 16 మెట్రోస్టేషన్‌లు తాత్కాలికంగా మూసివేత..!



**ఢిల్లీ:** భద్రతా కారణాల దృష్ట్యా ఢిల్లీలోని 16 మెట్రో స్టేషన్ల ను తాత్కాలికంగా మూసివేశారు. బుధవారం ఉదయం ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించింది. కీలక మార్గాలైన రాజీవ్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, మండీ హౌస్, ఐటీవో, ఖాన్ మార్కెట్‌తోపాటు లోక్ కల్యాణ్ మార్గ్, పటేల్ చౌక్, రామకృష్ణ ఆశ్రమ్ మార్గ్, బరాఖంబా రోడ్, సుప్రీంకోర్టు, సేవా తీర్థ్, జన్‌పథ్, ఢిల్లీ గేట్, ఇంద్రప్రస్థ, జోర్ బాగ్, శివాజీ స్టేడియం స్టేషన్లను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మూసివేయనున్నట్లు తెలిపింది.అయితే రాజీవ్ చౌక్, మండీ హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్ స్టేషన్లలో ఇంటర్‌ఛేంజ్ సౌకర్యం మాత్రం కొనసాగుతుందని స్పష్టంచేసింది. ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (జజీపా) నిరసనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జూలై 20న పార్లమెంట్ మార్చ్ సమయంలోనూ పలు మెట్రో స్టేషన్లను మూసివేశారు. మెట్రో నడవకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# నీట్‌పై చర్చకు విపక్షాలు పట్టు- ప్రభుత్వం నిరాకరించడం వల్లే రాజ్యసభలో ప్రతిష్టంభనన్న జైరాం రమేశ్



**దిల్లీ:** నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ వివాదం, నిర సనకారులపై పోలీసుల చర్య, ప్రతిపక్ష నాయకుల నిర్బంధం పార్లమెంట్?లో మరోసారి తీవ్ర దుమారం రేపింది. ఈ అంశాలపై రాజ్యసభలో రూల్ 267 కింద అన్ని కార్యక్రమాలను నిలిపివేసి తక్షణ చర్చ చేపట్టాలని విపక్షాలు పట్టుబట్టాయి. అయితే ప్రభుత్వం అందుకు అంగీకరించకపోవడంతో సభలో ప్రతిష్టంభన కొనసాగుతోందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.రాజ్యసభలో ప్రతిపక్ష నేత నేతృత్వంలో పలువురు విపక్ష పార్టీల సభ్యులు రూల్ 267 కింద నోటీసు సమర్పించినట్లు జైరాం రమేశ్ తెలిపారు. జులై 20న విద్యార్థుల శాంతియుత నిరసనల సందర్భంగా పోలీసులు అధిక బలప్రయోగానికి పాల్పడ్డారనే ఆరోపణలపై చర్చ జరపాలని వారు కోరినట్లు చెప్పారు. నీట్ అంశంపై రూల్ 267 కింద చర్చ నిర్వహించేందుకు ప్రభుత్వం నిరాకరించడమే రాజ్యసభలో ప్రతిష్టంభనకు ప్రధాన కారణమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి ఈ అంశంపై మౌనం వీడాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌పై కూడా చర్చ జరగాలని విపక్షం కోరు తోందన్నారు.అయితే రాజ్యసభలో రూల్ 267 ప్రకారం సభలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలను నిలిపివేసి అత్యవసర ప్రజా ప్రయోజన అంశంపై వెంటనే చర్చ చేపట్టే అవకాశం ఉంటుంది. అయితే రూల్ 176 కింద స్వల్పకాలిక చర్చ మాత్రమే నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో రూల్ 267 కిందే చర్చ జరగాలని విపక్షం పట్టుబడుతుండగా, ప్రభు త్వం మాత్రం సభా నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని చెబుతోంది. లాఠీచార్జ్, టియర్ గ్యాస్, పెల్లెట్ గన్స్, షాక్ బ్యాటన్లు, వాటర్ క్యానన్ల వినియోగంపై సభలో సమగ్ర చర్చ జరగాలని విపక్షం డిమాండ్ చేసింది. అలాగే జులై 21న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర విపక్ష నేతలను అదుపులోకి తీసుకున్న ఘటనపైనా వివరణ కోరింది.కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ నీట్-సీబీఎస్ఈ పరీక్షల లీకేజీ అంశంపై వాయిదా తీర్మానం ద్వారా చర్చ జరగాలని అన్ని విపక్ష పార్టీలు ఏకగ్రీవంగా నిర్ణయించాయని భవిష్యత్తులో ప్రశ్నపత్రాల లీకేజీని అరికట్టేం తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు భవిష్యత్తులో ప్రశ్నపత్రాల లీకేజీని అరికట్టేందుకు సమగ్ర కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చకు దూరంగా పారిపోతోందని విమర్శించారు. సభ పదేపదే వాయిదా పడుతోందని, రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనలకు పార్టీ పూర్తి మద్దతు ఇచ్చిందని చెప్పారు.

# స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్‌కు కట్టుబడి ఉన్నాం




**దిల్లీ:** ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని స్వేచ్ఛగా ఉంచడానికి కట్టుబడి ఉన్నామని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్? స్పష్టం చేశారు. ఫిలిప్పీన్స్‌రాజధాని మనీలాలో జరిగిన క్వాడ్ కూటమి సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో జైశంకర్‌తోపాటు అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, పెన్నీ వాంగ్, తోషిమిట్సు మొటెగి పాల్గొన్నారు. ఈ క్వాడ్ విదేశాంగ మంత్రులు ఇంతకుముందు మే చివరి వారంలో దిల్లీలో సమావేశం అయ్యారు. ఆ సమయంలో మార్కో రూబియో భారత పర్యటనకు వచ్చారు."మనీలా లో జరిగిన క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఇండో-పసిఫిక్ ప్రాంత పరిస్థితులను సమీక్షించాము. ఇటీవల జరిగిన పరిణామాలపై చర్చించాం. దిల్లీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మేం అనుసరించాం. ఆసియాన్ ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ, స్వేచ్ఛా, సమ్మిళిత ఇండో- పసిఫిక్ ప్రాంతానికి మేము కట్టుబడి ఉన్నాం" అని జైశంకర్ ఎక్స్ వేదికగా తెలిపారు.మోస్ట్ పవర్‌ఫుల్‌అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏసియన్ నేషన్ (ఆసియాన్) అనేది ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అత్యంత ప్రభావవంతమైన కూటముల్లో ఒకటిగా ఉంది. ఇందులో భారత్, అమెరికా, చైనా, జపాన్, ఆస్ట్రేలియా సహా పలుదేశాలు భాగస్వాములుగా ఉన్నాయి. కాగా, మనీలా జరిగిన క్వాడ్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా వారంతా ఒక ఉమ్మడి ప్రకటన చేశారు. స్వేచ్ఛా, సమ్మిళిత ఇండో-పసిఫిక్? ప్రాంతాన్ని బలోపేతం చేసేందుకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఆసియాన్ ఐక్యత, ప్రాధాన్యాలకు పూర్తి మద్దతును ఇవ్వడానికే తాము సమావేశమయినట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో చైనా సైనిక ప్రాబల్యం, చర్యలు పెరుగుతున్న నేపథ్యంలో, శాంతి, స్థిరత్వాన్ని నిర్ధరించడానికి విస్తృత సహకారం అందించాలని క్వాడ్ దేశాలు సంకల్పించాయి. తాము ఈ ప్రాంతం స్వేచ్ఛ కోసం, ఆసియాన్ దేశాలతో కలిసి పనిచేయడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని ప్రకటిం చాయి. ఈ సమావేశంలో ప్రాంతీయ సవాళ్లు, అవకాశాల గురించి క్వాడ్ మంత్రులు చర్చించారు. వారి ప్రకటన ప్రకారం, సముద్ర, అంతర్జాతీయ భద్రత, ఆర్థిక శ్రేయస్సు, రక్షణ, కీలకమైన సాంకేతికతలు, మానవతా సాయం, అత్యవసర స్పందన లాంటి ఉమ్మడి ప్రాధాన్యతలపై ప్రధానంగా దృష్టి పెట్టారు. ఇండో-పసిఫిక్ సముద్ర పరిధిలో శాంతి, స్థిరత్వం అనేవి ఈ ప్రాంత భద్రత, శ్రేయస్సుకు పునాది అని మేము బలంగా నమ్ముతున్నాము" క్వాడ్ విదేశాంగ మంత్రులు ఉమ్మడి ప్రకటన చేశారు.


రూబియోతో జైశంకర్ భేటీఈ సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ బుధవారం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో భేటీ అయ్యారు. భారత్-అమెరికా సమగ్ర ప్రపంచవ వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంబంధించిన కీలక రంగాలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. "మనీలాలో రూబియోను కలవడం సంతోషంగా ఉంది. భారత్-అమెరికా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలైన వాణిజ్యం, సుంకాలు, ఇంధనం, రక్షణ, భద్రత, కీలక ఖనిజాలు, ఏఐ లాంటి అంశాలపై మా సమావేశంలో ప్రధానంగా చర్చించాం. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచ, బహుపాక్షిక పరిణా మాలపై అభిప్రా యాలను పంచుకున్నాం" అని జైశంకర్? ఎక్స్ వేదికగా తెలిపారు. అంతకు ముందు జైశంకర్ ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి సెనేటర్? పెన్నీ వాంగ్, ఫిలిప్పీన్స్ విదేశాంగ కార్యదర్శి మా.థెరిసా పి.లాజారోలతో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చలు జరిపారు.

# ఉగ్రవాదుల కాల్పుల్లో జవాన్ మృతి.. మరొకరికి గాయాలు.



**జమ్మూ:** కాశ్మీర్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక జవాన్ మరణించగా, మరొకరు గాయపడ్డారు. ఈ ఘటన బుధవారం, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్-కోకెర్‌నాగ్ రోడ్డు మార్గంలో జరిగింది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (ఎస్ఓజీ)కు చెందిన ఇద్దరు జవాన్లు బుధవారం ఉదయం అనంత్‌నాగ్-కోకెర్‌నాగ్ రోడ్డులో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో అక్కడికి వచ్చిన తీవ్రవాదులు ఈ జవాన్లపై కాల్పులు జరిపారు.ఈ ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన ఇతర భద్రతా సిబ్బంది వెంటనే వారిని చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే, ఆ ఇద్దరిలో తీవ్ర గాయాల కారణంగా ఒక జవాన్ అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మరణించిన జవాన్‌ను ఆషిక్ హుస్సేన్‌గా గుర్తించారు. మరో జవాన్ ఆరోగ్య పరిస్థితిపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు. ప్రస్తుతానికి అతడికి చికిత్స కొనసాగుతోంది. ఉగ్రవాదుల కాల్పుల నేపథ్యంలో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నాయి. ఈ ప్రాంతం అంతా గాలింపు, తనిఖీలు చేపట్టారు. ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా పట్టుకోవాలని, పారిపోకుండా చూడాలని గట్టి భద్రత ఏర్పాటు చేశారు. మొత్తం అన్ని ప్రాంతాల్ని తమ అధీనంలోకి తీసుకున్నారు.ఈ కాల్పుల ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మరోవైపు రాజౌరి సెక్టార్‌లో విధులు నిర్వహిస్తున్న ఒక జవాన్ ప్రమాదవశాత్తు ఎత్తైన ప్రదేశం నుంచి కిందపడి మరణించాడు. మృతుడిని సుఖ్‌ప్రీత్ సింగ్ (27)గా గుర్తించారు. అతడు సుందర్‌బని సెక్టార్‌లోని మహదేవ్ పోస్టు వద్ద ఎత్తైన ప్రదేశంలో డ్యూటీ చేస్తున్నాడు. అయితే, అక్కడ పట్టు కోల్పోయి జారిపోవడం వల్ల కింద పడి ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. అతడి న్ని స్వగ్రామానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# భారీ వరదలతో అఫ్గానిస్తాన్ అతలాకుతలం



**అఫ్గానిస్తాన్ :** తూర్పు అఫ్గానిస్తాన్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సంభవించిన వరదల వల్ల సుమారు 20 మంది మరణించారని, మేయర్‌తో సహా 100 మంది గల్లంతయ్యారని అఫ్గానిస్తాన్ జాతీయ విపత్తు నిర్వహణ కమిటీకి చెందిన యూసఫ్ హమ్మద్ ప్రకటించారు. ఆ దేశంలోని నూరిస్తాన్ ప్రావిన్స్ రాజధాని పరున్ నగరం ఈ వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నది. వరదల్లో గల్లంతైన వారిలో ఈ పరున్ నగర మేయర్ కూడా ఉన్నారు. అలాగే 80 మందికి పైగా గాయపడ్డారు. ఇంకా భారీ ఆర్థిక, ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇళ్లు, దుకాణాలు, మున్సిపల్ భవనాలు ధ్వంసమయ్యాయి.తుఫానులు, కరవులతో సహా ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పుల ప్రభావానికి తీవ్రంగా గురయ్యే దేశాల్లో అఫ్గానిస్తాన్ ఒకటి. అలాగే ప్రపంచంలోని అత్యంత పేద దేశాల్లో కూడా ఒకటి. ఇప్పుడీ వరదలకు పరున్ మున్సిపాలిటీ పూర్తిగా ధ్వంసమైందని అక్కడి ఓ ఎన్‌జీవో ష్పోల్‌కు నాయకత్వం వహిస్తున్న అషిఖుల్లా సఫి వార్తా సంస్థలకు వెల్లడించారు. సహాయక చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు.అఫ్గానిస్తాన్‌లో ఈ బుధవారం వరకు భారీ వర్షాలు, వరదలు కొనసాగుతాయని ఆ దేశ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీనివల్ల ఆ దేశంలోని 10 ప్రావిన్స్‌లు ఈ వరదలకు గురయ్యే అవకాశం ఉందని, ఆ ప్రాంతాలకు దూరంగా ఉండాలని ప్రజలకు అధికారులు సూచించారు.

# జులై 20 నిరసనలు ట్రైలర్ మాత్రమే- డిమాండ్లు అంగీకరించకపోతే దిల్లీకి లక్షలాది యువత:



**దిల్లీ:** దేశవ్యాప్తంగా కొనసాగుతున్న తమ ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే మరింత భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) హెచ్చరించింది. జులై 20న నిర్వహించిన నిరసన కేవలం ట్రైలర్ మాత్రమేనని, అవసరమైతే లక్షలాది మంది యువత దిల్లీకి తరలివస్తారని పార్టీ ప్రతినిధి అశుతోష్ రాంకా తెలిపారు. ఇదే సమయంలో దిల్లీలో జరిగిన ఆందోళనల నేపథ్యంలో పోలీసులు మొత్తం 10 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. మరోవైపు నిరసనల నేపథ్యంలో అదనపు భద్రతా బలగాలను మోహరించారు. ఇదిలా ఉండగా భద్రతా కారణాల దృష్ట్యా, తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు జన్‌పథ్, రాజీవ్ చౌక్, పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్లను మూసివేశారు.'పోలీసుల చర్యలతోనే నిరసనలు ఉద్రిక్తత'తమ ఉద్యమాన్ని స్వాతంత్ర్యం తర్వాత దేశంలో జరిగిన అతిపెద్ద ప్రజా ఉద్యమంగా అశుతోష్ రాంకా అభివర్ణించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే ఈసారి మరింత భారీ స్థాయిలో నిరసనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. యువత ఆవేదనను కేంద్రం నిర్లక్ష్యం చేస్తే తీవ్ర రాజకీయ పరిణామాలు ఎదు రయ్యే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. తమ ఆందోళనలు పూర్తిగా శాంతియుతంగానే సాగుతున్నా యని స్పష్టం చేశారు. జులై 20న నిర్వహించిన ర్యాలీ కూడా ప్రశాంతంగానే కొనసాగిందని, అయితే విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడంతోనే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు. గత 31 రోజులుగా గాంధీ, అంబేడ్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూ శాంతియుత నిరసన కొనసాగిస్తున్నామని చెప్పారు. ఆందోళనకారులపై ఎఫ్ఐఆర్‌లు వద్దన్న సీజేపీనిరసనల్లో పాల్గొన్న వారిపై ఇప్పటికే నమోదైన కేసులతో పాటు భవిష్యత్తులో కూడా ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని ప్రభుత్వం హామీ ఇవ్వాలని సీజేపీ డిమాండ్ చేసింది. అలాంటి హామీ వచ్చే వరకు ఉద్యమాన్ని విరమించబోమని అశుతోష్ స్పష్టం చేశారు. తమ నాయకత్వం కేసులకు భయపడదని, అవసరమైతే అరెస్టులను కూడా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ ఉద్యమం రాజకీయాలకు అతీతమని అన్నారు. ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా, బీజేపీ నాయకులు కూడా ముందుకు వచ్చి యువత డిమాండ్లకు మద్దతు తెలపాలని కోరారు. ప్రజలకు సంబంధించిన అంశంపై అందరూ ఏకమవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# సంపాదకీయం

## ఎజెండాలో నీట్‌పై చర్చ ఎందుకు లేదు !



తప్పు జరిగినప్పుడు ప్రభుత్వంలో ఎవరు ఉంటే వారినే నిందిస్తారు. వారిమీదే విమర్శలు గుప్పిస్తారు. పాలన బ్రహ్మాండంగా చేస్తుంటే..పకడ్బందీగా చర్యలు తీసుకుని ఉంటే నీట్ పేపర్ ఎందుకు లీక్ అవుతుంది. ఎందుకు దుర్మార్గులు పేపర్ అమ్ముకునేందుకు సాహసిస్తారు. ఇలా చేయడం వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదంతా కూడా ప్రభుత్వ వైఫల్యంగానే చూడాలి. అన్ని రాష్ట్రాలు తమంత తాముగా ఎంసెట్ నిర్వహించుకుని, పక్కగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే, దానిని కాదని నీట్‌ను ప్రవేశ పెట్టారు. కేంద్రం ఆంధీనంలోని ఎన్‌టిఎ నీట్ నిర్వహణలో ఎందుకు తప్పుచేసింది. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నిజానికి పేపర్లు లీక్ చేసిన వారిని, అమ్ముకున్న వారిని బహిరంగంగా ఉరితీయాలి. ఇకపోతే ప్రస్తుతానికి వస్తే...పేపర్ లీక్‌లో విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దీక్షకు దిగారు, కాక్రోచ్ పార్టీ మొదటి డిమాండ్ ఇదే తమ డిమాండ్ అని ప్రకటించింది. ఢిల్లీలో ఆందోళనకు పిలుపును ఇచ్చింది. అయినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదు. దీనిపై ప్రధాని స్పందించలేదు. నిరంతరం విదేశీ పర్యటనలతో గడుపుతున్న ప్రధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడడం లేదు. పార్లమెంట్ సమావేశాలకు ముందే ప్రధాని స్పందించి, సిజెపి నేతలను పిలిచి మాట్లాడడం, నీట్‌పై తీసుకుంటున్న చర్యలను వివరించడం జరిగివుంటే బాగుండేది. నిజానికి సమస్యలను పరిష్కరించడం అన్నది ప్రజల కోసమే కదా. మరి ఎందుకు పెద్దగా స్పందించలేదన్నదే సమస్య. ఇకపోతే కాక్రోచ్ పార్టీ చేస్తున్న ఆందోళనలను హైజాక్ చేసేందుకు కాంగ్రెస్ , రాహుల్ గాంధీ యత్నించారనే చెప్పాలి. విద్యార్థుల ఆందోళనలో దూరడం ద్వారా సమస్యకు రాజకీయం పులిమారు. రాహుల్‌కు సమస్యల పట్ల చిత్తశుద్ధి కనిపించడం లేదు. పార్లమెంటులో చర్చించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పెద్దమనిషి రాజకీయ డ్రామాకు తెరతీసారు. ఇకపోతే అధికార పార్టీ నేతలు చేస్తున్న వాదనలో పసలేదు. నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని నివాసం ఎదుట రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనపై స్పందించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజని పేర్కొంటూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాంగ్రెస్ ఉల్లంఘించిందని విమర్శించారు. విమర్శించ డానికి ఎన్నయినా చెప్పవచ్చు. నిజానికి నీట్ అంశంపై చర్చను ఎజెండాలో పెట్టివుంటే సమస్య వచ్చి ఉండేది కాదు. ఎందుకు అజెండాలో పెట్టలేదో ముందుగా కేంద్రం వివరణ ఇవ్వాలి. మొత్తంగా ఇప్పుడు తప్పెవరిదంటే..అధికార పార్టీదే అని చెప్పాలి. సమస్యపై చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. సీజేపీ, కాంగ్రెస్ ధర్నాలతో హైటెన్షన్ నెలకొంది. విద్యార్థులపై లాఠిచార్జ్‌కు నిరసనగా.. ప్రధాని నివాసం దగ్గర 3 గంటలపాటు కాంగ్రెస్ మెరుపుధర్నా నిర్వహించింది. పార్లమెంటు వాయిదా తర్వాత పాదయాత్ర చేసిన కాంగ్రెస్ ఎంపీలు.. నేరుగా ప్రధాని నివాస దగ్గరకు వెళ్లి ధర్నా నిర్వహిచారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని, హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్ చేశారు. కాగా.. రాహుల్, ప్రియాంక సహా.. ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆ తర్వాత రాత్రి విడుదల చేశారు. 'చలో సంసద్' మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులపై పోలీసుల చర్యలు, కాంగ్రెస్ ధర్నా.. తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం తొలిసారిగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రాజకీయ సాధనంగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ వివాదానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయకుండా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాన్ ఆరోపించారు. పార్లమెంటులో నీట్ అంశంపై సవివరంగా చర్చించడానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వెలుపల నిరసన చేపట్టారని కేంద్ర మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సమగ్ర చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం తెలియజేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రజాస్వామ్య చర్చ కన్నా రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి విద్యార్థులు అవసరం లేదు.. గొడవలు సృష్టించడమే లక్ష్యమంటూ పేర్కొన్నారు.. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు సమాధానాలు, సంస్కరణలు, జవాబుదారీతనం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అంటున్న ధర్మేంద్ర ప్రధాన్ ఇంతకాలం ఎందుకు స్పందించ లేదో చెప్పాలి. విపక్షంలో ఉన్నవారు ఎవ్వరైనా రాజకీయం చేస్తారు. బిజెపి కూడా అదే చేసేది. ప్రజాస్వామ్య నియమాలను, పార్లమెంటరీ సంప్రదాయాలను పాటిస్తే మంచిది. సమస్య ఏదైనా చర్చకు అవకావం రావాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో పార్లమెంటులో సమర్థవంతంగా చర్చలు సాగడం లేదు. సమస్యలపై ప్రస్తావన జరగడం లేదు.ఇందుకు అధికార పక్షానిదే ప్రధాన బాధ్యత. విద్యార్థులు లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం చర్చించాలనుకుంటే ఎందుకు ఎజెండాలో పెట్టలేదో చెప్పాలి. ప్రజాస్వామ్యంలోప్రతిపక్ష పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుంది. పార్లమెంటులో చర్చలకు అవకాశం రానప్పుడు ఎవ్వరైనా వీధుల్లోనే నిరసనలు తెలుపుతారు. తాము అనుకున్నట్లుగానే పార్లమెంట్ నడవాలని పాలకపక్షం కోరుకోవడం సరికాదు. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి, చర్చించి, పరిష్కరిస్తే మంచిది.నీట్‌పై చర్చించి, లీకులు లేకుండా, అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకుంటే మంచిది.

# ప్రధాని ఇంటిముందు ధర్నాకు కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్

- ఖర్గే నివాసానికి వెళ్లి...గుట్టుచప్పుడు కాకుండా ధర్నా
- పోలీసులను ఆయోమయంలోకి నెట్టి కాంగ్రెస్ తీరు



**న్యూఢిల్లీ,జులై22:** ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని మోదీ నివాసం ముందు మంగళవారం కాంగ్రెస్ నేతలు మెరుపు ధర్నా చేపట్టిన విషయం పక్కా ప్లాన్‌తో చేపట్టినట్లు తెలుస్తోంది. నీట్ పేపర్ లీకేజీతో పాటు సీజేపీ కార్యకర్తలపై లాఠీఛార్జ్ అంశంలో ఆ ధర్నా నిర్వహించారు. అయితే కట్టుదిట్టమైన లోక్ కళ్యాణ్ మార్గ్ కు కాంగ్రెస్ నేతలు అంతా ఎలా వెళ్లారని ఢిల్లీ పోలీసులు ఇప్పుడు ఆరా తీసే పనిలో పడ్డారు. వాస్తవానికి మంగళవారం కాంగ్రెస్ నేత మల్లిఖార్జున్ ఖర్గే బర్త్‌డే సెలబ్రేట్ చేసుకున్నారు. ఆ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనేందుకు ఖర్గే ఇంటికి కాంగ్రెస్ నేతలు వెళ్లారు. సెంట్రల్ ఢిల్లీలోని రాజాజి మార్గ్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే నివాసం ఉన్నది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో పాటు అనేక మంది ఎంపీలు తొలుత మల్లిఖార్జున్ ఖర్గే ఇంటికి వెళ్లారు. ఖర్గేకు 84వ పుట్టిన రోజు విషెస్ తెలిపారు. కానీ కాంగ్రెస్ నేతలు అకస్మాత్తుగా మరో ప్లాన్ వేశారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు ప్రధాని ఇంటి వైపు ర్యాలీ తీశారు. ఖర్గే ఇంటికి కొన్ని మీటర్ల దూరంలోనే ప్రధాని మోదీ నివాసం ఉన్నది. అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ఎంపీలు .. ప్రధాని మోదీ గేటు ముందు చేరుకున్నారు. అక్కడే మెరుపు దాడికి దిగారు. సుమారు మూడు గంటల పాటు బైఠాయించారు. ఢిల్లీ పోలీసులు ఈ ఘటనతో షాక్ అయ్యారు. సెక్యూర్టీ ఉల్లంఘన జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కట్టుదిట్టమైన ప్రాంతంలోకి ఒకేసారి ఇంత మంది ఎలా వచ్చారని పోలీసులు ఆలోచిస్తున్నారు. అయితే ఖర్గే పుట్టినరోజు కావడం వల్ల ఆ ప్రాంతంలో భారీ సంఖ్యలో ఉదయం నుంచే జనం ఉన్నారని, రాజాజి మార్గ్‌లో అనేక వాహనాలను కూడా పార్క్ చేసినట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.

7 లోక్ కల్యాణ్ మార్గ్ లొకేషన్‌లో కాంగ్రెస్ ఎంపీలు ధర్నాకు దిగడం పట్ల ఢిల్లీ పోలీసులు కన్ఫ్యూ జన్‌లో ఉన్నట్లు తెలిసింది.అయితే ఈ ఘటనకు ఎవరు బాధ్యత తీసుకుంటారో తెలియదు. కానీ ఢిల్లీ పోలీసు లు మాత్రం సెక్యూర్టీ ఉల్లంఘన జరిగినట్లు అంగీకరి స్తున్నారు. ఖర్గే ఇంటికి చేరిన కాంగ్రెస్ నేత లు.. పార్లమెంట్ సమీపంలో ఉన్న విజయ్ చౌక్‌కు ర్యాలీ తీస్తారని భావించినట్లు కొందరు పోలీసులు చెప్పారు.

# చలో సంసద్‌పై పోలీసుల లాఠిన్యం

- అత్యవసర చర్చకు సుప్రీం తిరస్కరణ

**న్యూఢిల్లీ,జులై22:** కాక్రోచ్ జనతాపార్టీ 'చలో సంసద్' మార్చ్‌లో భాగమైన నిరసనకారులపై పోలీసు లాఠీఛార్జ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే.. దాని అత్యవసర విచారణకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని.. అలాగే పిటిషనర్ కూడా తన సమయాన్ని వృథా చేసుకోవద్దని ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరపు న్యాయవాది ప్రస్తావించగా..'మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ పిటిషన్ అత్యవసర విచారణకు దిల్లీ హైకోర్టు కూడా నిరాకరించిన సంగతి తెలిసిందే. ఈ అంశంలోకి తమను లాగొద్దని వ్యాఖ్యానించింది. దాంతో ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది.

ఈ లాఠీఛార్జిపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని పిటిషనర్ కోరారు. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన చలో పార్లమెంటు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వేల మంది సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారికేడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకుని బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడంతో ఆ ప్రాంతం రణరంగాన్ని తలపించింది. పలుచోట్ల రాళ్లు రువ్వడం, ఘర్షణ పడటం, తోపులాటలతో అటు పోలీసులు, ఇటు ఆందోళనకారులు గాయపడ్డారు. చాలా మంది రక్తమోడుతున్న వీడియోలు వైరలయ్యాయి. వీటిని చూపుతూ విచారణ కోరారు. అయితే సుప్రీం ప్రధాన న్యాయమూర్తి వాటిని తిరస్కరించారు. అత్యవసరంగా చర్చించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.

# మేధో వలస

గగన్‌యాన్, చంద్రయాన్-4 లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంసిద్ధమవుతున్నవేళ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లో సీనియర్ శాస్త్రవేత్తల వరస స్వచ్ఛంద రాజీనామాలు, ఉద్యోగ విరమణల నిర్ణయాలు దేశం మొత్తాన్ని కుదిపేస్తున్నాయి. ఇలా సీనియర్ల రాజీనామాలు ఇస్రోలో కొత్తేమీ కాదు. కానీ, ఒకేసారి నూట ఇరవై మంది, అది కూడా 'ఏ' గ్రూప్ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు రాజీనామాలు చేయడం మాత్రం కచ్చితంగా ఇదే మొదటిసారి. వీరంతా ఎందుకు రాజీనామాలు చేశారు? అసలు ఇస్రోలో ఏం జరుగుతోంది? ఈ పరిణామాలు దేనికి సంకేతం? ఇవి ఇప్పుడు అందరిని వేధిస్తున్న ప్రశ్న.నిజానికి 2020 వరకు అంతరిక్ష రంగానికి సంబంధించిన అన్ని విషయాల్లోనూ ఇస్రో ఆధిపత్యమే కొనసాగేది. కానీ 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "భారత అంతరిక్ష విధానం" ఈ రంగాన్ని సమూ లంగా మార్చేసింది. ప్రయివేటు రంగానికి తలుపులు బార్లా తెరవడంతో అనేక స్టార్టప్‌లుపుట్టగొడుగుల్లా పుట్టు కొచ్చాయి. ఉపగ్రహాల తయారీ, రాకెట్ల నిర్మాణం, భూమి నుంచి అంతరిక్ష కార్యకలాపాలను పరిశీలించే కేంద్రాల నిర్వహణలో కార్పొరేట్ కంపెనీల పాత్ర గణనీయంగా పెరిగింది. ప్రయివేటీకరణ వల్ల ఇస్రోపై భారం తగ్గుతుందనే కుంటిసాకులు చెప్తున్నప్పటికీ, అసలు సవాలు అది కాదు. ఈ ప్రయివేటురంగ సంస్థలు అనుభవజ్ఞులైన ఇస్రో శాస్త్రవేత్తలకు భారీ వేతనాలు, మెరుగైన సదుపాయాలు కల్పించి తమ వైపు తిప్పు కుంటున్నాయి. దీనిపై కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి జితేంద్రసింగ్ స్పందిస్తూ "ఎంతో మంది వెళ్తుంటారు.. వస్తుంటా రు" అని ఒక్క మాటలో తేల్చేశారంటే కేంద్ర ప్రభుత్వ వైఖరి ఎలా ఉందో స్పష్టమవుతుంది.అంతరిక్ష




రంగాన్ని ప్రయివేటు సంస్థలకు, దేశీ-విదేశీ పెట్టుబడి శక్తులకు తెరిచి ఉంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయాలు ఇస్రో స్వయం ప్రతిపత్తిని దెబ్బతీశాయి. లాభాపేక్షే పరమావధిగా పనిచేసే ప్రయివేటు కార్పొరేట్ సంస్థలు, ఇస్రోలో తయారైన మేధోసంపత్తిని భారీ ప్యాకేజీలతో తమ వైపు తిప్పుకుంటున్నాయి. ప్రభుత్వ రంగంలో శాస్త్రవేత్తల శ్రమకు తగిన గుర్తింపు, సరైన వేతనాలు, పరిశోధనలకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులను ఉద్దేశపూర్వకంగానే తగ్గించడం వెనుక ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర దాగి ఉంది. ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచి, ఆ తర్వాత "నిర్వహణ సాధ్యం కావడం లేదు" అనే మిషతో ప్రయివేటుకు అప్ప గించే క్రమబద్ధమైన దోపిడీ వ్యూహం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది.భద్రత, సార్వభౌమత్వంతో ముడిపడి ఉన్న అంతరిక్ష రంగాన్ని కేవలం లాభనష్టాల కోణంలో చూడటం చారిత్రక తప్పిదమవుతుంది. ప్రయివేటీకరణ వల్ల తాత్కాలికంగా నిధులు సమకూరినట్టు అనిపించినా, దీర్ఘ కాలంలో అది దేశ స్వయం సమృద్ధిని దెబ్బతీస్తుంది. జాతీయ ప్రయోజనాల కంటే కార్పొరేట్ లాభాలు ముఖ్యం కాదనే సత్యాన్ని పాలకులు గుర్తించి, అంతరిక్ష రంగంలో ప్రయివేటీకరణ దూకుడుకు బ్రేకులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ వరుస రాజీనామాలు దేశ సార్వభౌమత్వానికి, ప్రజాస్వామ్య ఆర్థిక వ్యవస్థకు కేంద్ర పాలకులు చేస్తున్న ద్రోహాన్ని కండ్లకు కడుతున్నాయి.అనుభవజ్ఞులు వెళ్లిపోతే వారి స్థానాలు భర్తీ చేయడం అంత సులభం కాదు. రాజీనామాల నేపథ్యంలో ప్రభుత్వం ఎదుర్కోవలసిన పెద్ద సవాలిదే. అంతరిక్ష రంగంలో ప్రయివేటు రంగం పాత్ర పెరగాలన్నది ప్రభుత్వ విధానం. ఉపగ్రహాలు, రాకెట్ల తయారీ, భూమ్మీద నుంచి అంతరిక్ష వ్యవహారాలను పరిశీలించే కేంద్రాలు ప్రయివేటు రంగంలో పెంచాలన్నది ప్రభుత్వ ఆలోచన. అనుభవజ్ఞులైన, సామర్థ్యం గల శాస్త్రవేత్తలు ఇస్రో వదిలి వెళ్ల కూడదంటే వారి ఉద్యోగాల్లో ఎదుగుదలకు తగిన అవకాశాలు కల్పించాలి. పరిశోధన చేయడానికి ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వాలి. విధాన నిర్ణయాల్లోనూ తగిన స్వతంత్రత ఉండాల్సిందే. ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించాలన్న ధ్యాస ప్రభుత్వానికి ఉంటే ఇవన్నీ ఆశించవచ్చు. ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం అయినప్పుడు వీటన్నింటికీ అవకాశం ఎక్కడ ఉంటుంది?రక్షణ విభాగంలోనే ప్రయివేటు రంగానికి పెద్దపీట వేస్తున్న దశలో ప్రభుత్వ రంగ వ్యవస్థల పరిరక్షణకు ప్రాధాన్యం ఉంటుందనుకోలేం. అయితే గగన్‌యాన్, చంద్రమండలం నుంచి నమూనాల సేకరణ, చంద్రయాన్-4 లాంటి భారీ కార్యక్రమాలు ఉన్నప్పుడు ఆ లక్ష్యాలు సాధించడం ఎలా అన్నది అసలు సమస్య. ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహిం చడమంటే ప్రభుత్వ రంగం పీక నొక్కేయడం కాకూడదు.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక
గురువారం, జూలై 23 2026





# తిరిగి జట్టులోకి వచ్చిన కమిన్స్, హేజిల్‌వుడ్, లైయాన్

## ●బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియా.. వరుసగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్ కోసం బలమైన జట్టును బరిలోకి దింపుతోంది. వచ్చే నెలలో జరగనున్న ఈ మ్యాచ్‌లకు సంబంధించి క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా జట్టును ప్రకటించింది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో 13 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. గాయం నుంచి కోలుకున్న జోష్ హేజిల్‌వుడ్, స్పిన్నర్ నాథన్ లైయాన్ తిరిగి జట్టులోకి వచ్చారు. ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ 2025-27లో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌తో ఆ జట్టు సీనియర్లు పునరాగమనం చేయనున్నారు. గాయాల కారణంగా సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరమైన ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, నాథన్ లైయాన్ బంగ్లా సిరీస్‌తో ఎంట్రీ ఇవ్వనున్నారు. ప్రస్తుతానికి 13 మందితో స్క్వాడ్‌ను ఎంపిక చేశామని, అవసరాన్ని బట్టి మార్పులు చేస్తామని, అందుకోసం తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ పేర్కొన్నాడు.ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఆస్ట్రేలియా, ఎనిమిది మ్యాచ్‌లలో ఏడు విజయాలు, ఒక ఓటమితో, 87.50 విజయ శాతంతో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో ఉంది. బంగ్లాదేశ్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి.. అగ్రపీఠాన్ని మరింత పదిలం చేసుకోవాలని ఆ జట్టు భావిస్తోంది. ఆస్ట్రేలియా వచ్చే 8 నెలల వ్యవధిలో 14 టెస్టులు ఆడనుంది. ఇందులో భారత్ వేదికగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కూడా జరగనుంది. మరోవైపు బంగ్లాదేశ్ జట్టు 18 ఏళ్ల తర్వాత టెస్టులు ఆడేందుకు ఆస్ట్రేలియాకు వెళ్తోంది. ఆగస్టు 13 నుంచి ఆగస్టు 26 వరకు ఇరుజట్ల మధ్య రెండు టెస్టుల సిరీస్ జరుగనుంది.బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టు: ప్యాట్‌పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కేరీ, కామెరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషేన్, నాథన్ లియాన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, జేక్ వెదరాల్డ్, బ్యూ వెబ్‌స్టర్

# కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ఆర్డర్ మార్పుపై విమర్శలు

## ●టీమిండియాపై మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ ఆగ్రహం



లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో బ్యాటింగ్‌కు పంపడంపై భారత మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ అసహనం వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్‌లో 388 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 27 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-2తో కోల్పోయింది. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన ఆయన.. రాహుల్ బ్యాటింగ్ స్థానాన్ని మార్చడంపై ప్రశ్నలు లేవనెత్తారు. "అంత భారీ లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు ఎవరైనా కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో పంపుతారా? క్లిష్టమైన పరిస్థితుల్లో లక్ష్య ఛేదనలో అతడు జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు కదా. రాహుల్ నంబర్ 6 లేదా 7 స్థానంలో బ్యాటింగ్ చేసే ఆటగాడా? ఇది చాలా అన్యాయం. అతడి బాడీ లాంగ్వేజ్ కూడా ఏదో ఆందోళనలో ఉన్నట్లుగా అనిపించింది" అని క్రిస్ శ్రీకాంత్ పేర్కొన్నారు. సంజూ శాంసన్, వైభవ్ సూర్యవంశీల విషయంలో ఎలాగైతే తప్పులు చేశారో ఇప్పుడు కేఎల్ రాహుల్ విషయంలోనూ అలాగే చేస్తున్నారు. ఒకవేళ లార్డ్స్ వన్డేలో కేఎల్ రాహుల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఉంటే 2023 ప్రపంచకప్ మాదిరిగా విరాట్ కోహ్లీకి తోడుగా నిలిచేవాడు. రాహుల్ వేగంగా పరుగులు రాబడతాడు. కానీ, మ్యాచ్ దాదాపు ముగిసిపోయిన తర్వాత అతడిని బ్యాటింగ్‌కు పంపారు. ఓవర్‌కు 15 పరుగులు అవసరమైనప్పుడు అక్షర్ పటేల్‌తో కలిసి రాహుల్ మ్యాచ్‌ను గెలిపిస్తాడా?" అని శ్రీకాంత్ ప్రశ్నించారు. కాగా భారత్ స్కోరు 304/4 వద్ద ఉన్నప్పుడు రాహుల్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అప్పటికి ఓవర్‌కు దాదాపు 15 పరుగులు అవసరమయ్యాయి. ఈ సమయంలో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో రాహుల్ ఔట్ అయ్యాడు. 12 బంతుల్లో 8 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఈ వన్డే సిరీస్‌లో రాహుల్ కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడారు. తొలి వన్డేలో ఒక పరుగు చేసిన అతడు, లార్డ్స్‌లో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో 12 పరుగులు చేశారు. గాయం కారణంగా రెండో వన్డేకు దూరమయ్యాడు.

# యూకే పిచ్‌లు సవాల్ విసురుతాయి

## అందుకే అక్కడ మేం ఓడిపోయాం

## భారత యువ క్రికెటర్ తిలక్ వర్మ



భారత క్రికెట్ జట్టులో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలుగు కుర్రాడు తిలక్ వర్మ విదేశీ పర్యటనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు అభిమానుల నుంచి భారీ అంచనాలు ఉంటాయని చెప్పాడు. ఇదే సమయంలో జట్టు యాజమాన్యం నుంచి బాధ్యతలు ఉంటాయని తెలిపాడు. ఇటీవల ముగిసిన ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలలో వాతావరణం, పిచ్ పరిస్థితులు ఎంతో భిన్నంగా ఉన్నాయని తిలక్ అభిప్రాయపడ్డాడు. కాగా గత రెండేళ్లలో అంటే టీ20 ప్రపంచకప్ 2024 జరిగిన తర్వాత, భారత జట్టు ఆడిన మ్యాచ్‌లలో మెజారిటీ ఆసియా ఖండంలోనే జరిగాయి. ఈ పరిస్థితుల్లో స్వదేశీ పిచ్‌లతో పాటు ఉపఖండంలోని అనుకూలమైన మైదానాల్లో ఎక్కువగా ఆడిన తర్వాత, నేరుగా విదేశీ పరిస్థితులకు మారి అక్కడ ఆడటం సవాల్‌తో కూడుకున్న విషయమని తిలక్ వర్మ అన్నాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్, ఐర్లాండ్ వంటి దేశాల్లో బంతి అనూహ్యంగా స్వింగ్ అవ్వడం, సీమ్ కావడం వల్ల బ్యాటర్లు తమ శైలిని మార్చుకోవాల్సి వస్తుందని అతడు వెల్లడించాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్ జట్టును తిలక్ వర్మ ప్రశంసించాడు. టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్స్ వరకు వెళ్లిన ఇంగ్లాండ్ ఎంత అత్యుత్తమమైన జట్టో అందరం చూశామని అతడు గుర్తు చేశాడు. అంతటి పటిష్టమైన జట్టును, వారి సొంత గడ్డపై ఎదుర్కోవడం సవాల్ విసురుతుందని వివరించాడు. విదేశీ వేదికలపై అగ్రశ్రేణి జట్లతో ఆడేటప్పుడు దక్కే అనుభవం యువ ఆటగాళ్లకు భవిష్యత్‌లో ఉపయోగపడుతుందని.. సవాళ్లను ఎదుర్కొనే మానసిక దృఢత్వాన్ని పెంచుతుందని పేర్కొన్నాడు. ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో ఉన్న భారత యువ జట్టుకు తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఈ పర్యటన ద్వారా మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవాలని చూస్తున్నాడు. విదేశీ పర్యటనలలో ఎదురైన ఓటములు, కష్టమైన పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకుని.. మెరుగ్గా రాణిస్తామని ధీమా వ్యక్తం చేశాడు. ఐర్లాండ్ చేతిలో 0-2, ఇంగ్లాండ్ చేతిలో 0-4 తేడాతో భారత్.. టీ20 సిరీస్‌లలో




# నేటి నుంచి కామన్‌వెల్త్ క్రీడలు

## ●11 రోజులు, 10 క్రీడాంశాలు, 215 మెడల్ ఈవెంట్స్



**గ్లాస్గో (స్కాట్లాండ్) :** స్కాట్లాండ్‌లోని పోర్ట్‌నగరం కామన్‌వెల్త్ క్రీడలకు స్పోర్ట్స్ క్యాపిటల్‌గా మారింది!. 2014లో కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చిన గ్లాస్గో నగరం.. 2026 క్రీడల ఆతిథ్యం నుంచి ఆస్ట్రేలియా తప్పుకోవటం మరోసారి నిర్వహణ బాధ్యతలను తీసుకుంది. ఆర్థిక సవాళ్లు, నిర్వహణ వ్యయ భారం కామన్‌వెల్త్ క్రీడలను కళ తప్పేలా చేశాయి. 11 రోజులు, 10 క్రీడాంశాలు, 215 మెడల్ ఈవెంట్లతో నేటి నుంచి కామన్‌వెల్త్ క్రీడలు ఆరంభం కానున్నాయి. బ్రిటీష్ పాలిత దేశాలు పోటీపడే ఈ క్రీడల్లో ఈసారి 74 దేశాల నుంచి సుమారు 3 వేల మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. నేటి ఆరంభ వేడుకలతో పోటీలు ప్రారంభం కానుండగా.. ఆగస్టు 2న ముగింపు వేడుకలతో క్రీడలు ముగియనున్నాయి. 2022లో బర్మింగ్‌హామ్ కామన్‌వెల్త్ క్రీడల్లో 20 క్రీడాంశాలు ఉండగా.. తాజాగా గ్లాస్గోలో వాటిని 10కు కుదించారు. బాస్కెట్‌బాల్, ఆర్టిస్టిక్స్ జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, బౌల్స్, బాక్సింగ్, జూడో, నెట్‌బాల్, స్విమ్మింగ్, ట్రాక్ సైక్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్‌లో 74 దేశాల క్రీడాకారులు పోటీపడనున్నారు. పారా విభాగంలో ఆరు క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయి. తొలి రోజు పోటీల్లో బౌల్స్, పారా బౌల్స్ ఈవెంట్లు జరుగనున్నాయి. గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడలకు భారత్ 125 మందితో కూడిన బలమైన జట్టును పంపిస్తోంది. ఒలింపిక్ పతక విజేతలు నీరజ్ చోప్రా, మీరాబాయి చాను వంటి మేటి అథ్లెట్లు గ్లాస్గోలో బరిలోకి దిగుతున్నారు.



# సింధు, సేన్ ముందంజ

**చాంగ్జౌ :** జపాన్ ఓపెన్ టైటిల్ గెలిచిన జోష్‌లో ఉన్న స్టార్ షట్లర్ పీవీ సింధు.. చైనా ఓపెన్‌నూ విజయంతో ఆరంభించింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో సింధు.. 21-14, 9-21, 21-10తో భారత్‌కే చెందిన యువ షట్లర్ ఉన్నతి హుడాను ఓడించి ప్రిక్వార్టర్స్‌కు చేరుకుంది.పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్.. 22-20, 15-21, 21-14తో యుశి టనాక (జపాన్)ను చిత్తుచేశాడు. మరో పోరులో భారత యువ సంచలనం ఆయుష్ శెట్టి.. 21-17, 5-21, 21-17తో ప్రపంచ 11వ ర్యాంకర్ అల్వి ఫర్హాన్ (ఇండోనేషియా)కు షాకిచ్చాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధృవ్ కపిల-తనీషా క్రాస్టో జంటతో పాటు మెన్స్ డబుల్స్‌లో అర్జున్-హరిహరన్ జోడీ తొలి రౌండ్‌కే ఇంటిబాట పట్టింది.

# వైభవ్ ఆటగాడిని చూడలేదు

## ●సూర్యవంశీపై హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. వైభవ్ లాంటి ఆటగాడిని తాను ఇప్పటివరకు చూడలేదని కొనియాడాడు. వైభవ్ అత్యంత ప్రతిభావంతమైన ఆటగాడని, గతంలో ఏ ఆటగాడు సాధించని ఘనతను అందుకుంటున్నాడని కితాబిచ్చాడు.ఇంగ్లండ్ పర్యటనలో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ మరో కీలక పోరుకు సిద్ధమయ్యాడు. ఇంగ్లండ్‌తో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన వైభవ్.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్‌లో బరిలోకి దిగనున్నాడు. గురువారం హరారే వేదికగా జరిగే మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో జియోస్టార్ షోలో మాట్లాడిన హర్భజన్ సింగ్.. వైభవ్ సూర్యవంశీ ఫియర్‌లెస్ బ్యాటింగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ ఆడుతున్నట్లు గతంలో ఎవరూ ఆడలేదు. అతను అసాధారణ నైపుణ్యం కలిగిన ప్లేయర్. ఇలాంటి ఆటగాడిని నేను ఇప్పటి వరకు చూడలేదు. ఒకప్పటి యువతకు.. ఇప్పటి కుర్రాళ్లకు మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం మీడియా, సోషల్ మీడియా. అప్పట్లో కూడా ఇలాంటి ఆటగాళ్లు ఉన్నారేమో. కానీ ఈ రోజుల్లో సోషల్ మీడియా ద్వారా ఎక్కువగా వెలుగులోకి వస్తున్నారు.ఫియర్‌లెస్ మనస్తత్వం, తమకు నచ్చే విధంగా ఆడే ఆటగాళ్లను జనాలు అంగీకరించడమే ఆటలో వచ్చిన అతి పెద్ద మార్పు.'అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు.వైభవ్ ఐపీఎల్ అరంగేట్రానికి ముందు జరిగిన ఓ సంఘటనను కూడా హర్భజన్ సింగ్ ఈ సందర్భంగా గుర్తు చేశాడు. 'రాజస్థాన్ రాయల్స్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ఉన్న సమయంలో వైభవ్ సూర్యవంశీని తొలి బంతిని ఎలా ఆడుతావు? అని అడిగాడు. దానికి వైభవ్.. అది నా జోన్‌లో ఉంటే సిక్స్ బాదుతానని బదులిచ్చాడు. అన్నట్లుగానే శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో తొలి బంతినే సిక్స్ బాది తన ఐపీఎల్ కెరీర్‌ను ఘనంగా ప్రారంభించాడు. ఇది వైభవ్ ఫియర్‌లెస్ మనస్తత్వాన్ని తెలియజేస్తోంది'అని తెలిపాడు. తన కెరీర్‌లో సచిన్ టెండూల్కర్ ఇచ్చిన సలహాను ఎప్పటికీ మర్చిపోనని హర్భజన్ సింగ్ గుర్తు చేసుకున్నాడు. 'క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ నాకు ఇచ్చిన సలహాను నేను ఎప్పటికీ మర్చిపోను.'నీ క్రికెట్ ప్రయాణంలో ఎన్నో ఆటంకాలు ఎదురవుతాయి. ఎన్నో విషయాలు నీ దారిలోకి వస్తాయి. కానీ ఎటువైపు నీ మనసును మళ్లించకుండా ఆటపై మాత్రమే దృష్టిని పెట్టాలి. ఇలా కొనసాగితేనే ఈ ప్రపంచంలో నిన్ను ఎవరూ ఆపలేరు. నువ్వు ఏది అవ్వాలనుకున్నా.. ఏది చేయాలనుకున్నా.. నువ్వు సరైన మార్గంలో నడిస్తేనే.. అన్ని రకాల గౌరవం, కీర్తిని పొందుతావు.'అని సచిన్ పాజీ నాకు చెప్పాడు.'అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు. ఇదే సలహాను వైభవ్ సూర్యవంశీతో పాటు ఈ తరం యువ ఆటగాళ్లకు ఇవ్వాలనుకుంటున్నాను. 'ఆటపైనే ఫోకస్ పెట్టాలి. ఆట కంటే మనం పెద్ద కాదనే విషయాన్ని గ్రహించాలి. ఈ ఆట వల్లే మనం ఈ స్థాయికి వచ్చామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. నీ వైఖరి సరిగ్గా లేకపోతే.. ఈ ఆట ఏంత ఇచ్చిందో అంతే వేగంగా వెనక్కి తీసుకుంటుంది.'అని హర్భజన్ సింగ్ హెచ్చరించాడు.

